ANDHRA BHOOMI Phone: Editorial — 74003
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72244

Largest Circulated Telugu Daily Published From The Capital

ఉదయం * * Regd. A-309

File Copy
Director of Information and Public Relations, U.P.

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు

డ్యాబుయిల్ 240 చెం.మీ. కరకు చెం.మీ. 14		1-60
కాంట్రాక్టు 260 చెం.మీ. 12 నెలలకు	...	1-20
కంపెనీ, టెండర్లు, కోర్టు నోటీసులు చెం.మీ	...	2-40
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు చెం.మీ.	...	1-60

వివరాలకు
అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికిందరాబాద్ (ఆం. ప్ర.)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందా రేట్లు

	ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
	రు.	రు.	రు.
సంవత్సరానికి	33-00	38-00	40-00
అర్ధ సంవత్సరానికి	16-50	17-50	21-00
మూడు నెలలకు	8-25	9-25	11-00
ఒక నెలకు	2-75	—	—

111533

సంపుట 6: సంచిక 334 ★ సికిందరాబాద్ 8-9-1966 గురువారం ★ 4 పేజీలు: 8 పైసలు

పి. ఇ. సి. సభ్యత్వానికి ఈ నెల 29 న ఎన్నిక

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 7

ప్రదేశ్ ఎన్నికల సంఘంలో ఖాళీ స్థానానికి, లేక ఖాళీ స్థానాలకు ఎ. ఐ. సి. సి అధ్యర్యాన ఈనెల 29వ తేదిన ఎన్నిక జరుగుతుంది.

28వ తేదిన నామినేషన్లను స్వీకరిస్తారని, అవసరమైతే 29వ తేదిన ఎన్నిక జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు ఇక్కడ ప్రకటించారు.

ముఖ్యమంత్రి నేటి మధ్యాహ్నం ఢిల్లీనుండి తిరిగి వచ్చి పై విషయం ప్రకటించారు.

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి మామూలు సమావేశం జరగనందు అనప్పటికీ సెప్టెంబర్ 28 న నామినేషన్లను స్వీకరించి పరిశీలిస్తారని, అవసరమైతే 29 న ఎ. ఐ. సి. సి. స్వయంగా ఎన్నిక జరుపుతుందని శ్రీ బ్రహ్మానందరెడ్డి వెల్లడి చారు.

పి. సి. సి. సభ్యుల జాబితా విషయంలో అభ్యంతరాల పరిశీలనను ఎ. ఐ. సి. సి. పూర్తిచేసినదని, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ త్వరలోనే తన నిర్ణయాన్ని తెలియజేస్తారని ముఖ్యమంత్రి వెలడించారు.

పి. ఆర్. వో ప్రకటన

22 మంది కాంగ్రెస్ వారులు పి. సి. సి. సభ్యత్వం గురించిన అభ్యంతరాల పరిశీలనను ఏ. ఐ. సి. సి. పూర్తి చేసినదని విరిలి రామ్ కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ వి. వి. రాజు కూడా ఉన్నారని ఈ విషయంలో శ్రీ కామరాజ్ త్వరలోనే తన నిర్ణయాన్ని ప్రకటిస్తారని ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ సంజీవయ్య చెప్పారు.

సంజీవయ్య నేడు ఇక్కడ పత్రికా విలేకరులకు తెలియజేసారు.

తనకు తెలిసినంతవరకు శ్రీ మతి రుక్మిణమ్మ పి. సి. సి. సభ్యత్వం గురించి ఎవరూ ఎటి అభ్యంతరం తెలియజేయలేదని ఆమె రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికల సంఘానికి సభ్యురాలుగా ఎన్నుకోబడిన సభ్యురాలని శ్రీ చిదంబర రెడ్డి అనంతపురం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికైన తరువాత అయన రాజీనామా వలన ఏర్పడిన ఖాళీస్థానానికి శ్రీమతి రుక్మిణమ్మ ఎన్నిక కావాలని ఈ విషయంలో తన అభిప్రాయాన్ని ఏ. ఐ. సి. సి. తెలుసుకున్నదని ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ సంజీవయ్య చెప్పారు.

శ్రీ మతి రుక్మిణమ్మ పి. సి. సి. కోసం ఎన్నుకోబడిన సభ్యురాలు కాబట్టి ప్రదేశ్ ఎన్నికల సంఘంలో సభ్యురాలుగా ఉండటానికి ఆమెకు అర్హత లేదని అంతకు పూర్వం అధికారవర్గ ప్రతినిధి ఒకరు ప్రకటించారు.)

ఈనెల 29వ తేదీన ప్రదేశ్ ఎన్నికల సంఘానికి ఎన్నికలు నిర్వహించవచ్చునని రాష్ట్ర కాంగ్రెస్ వాయకులతో చర్చలు జరిపిన తరువాత శ్రీ కామరాజ్ చెప్పారని శ్రీ సంజీవయ్య చెప్పారు.

శ్రీ సంజీవయ్య నేడే ఢిల్లీనుండి ఇక్కడికి తిరిగివచ్చారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ తిమ్మారెడ్డి ప్రధాన కార్యదర్శి శ్రీ శీలం సంజీవరెడ్డి రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి డాక్టర్ చెన్నారెడ్డి శ్రీ పి. రాజు కూడా నేడే ఢిల్లీనుండి ఇక్కడికితిరిగివచ్చారు.

రష్యాలో శిక్షణ పొందిన 50మంది భారతీయ పైలట్లు తిరిగిరాక

మాస్కో, సెప్టెంబర్ 7 (రాయిటర్)

సోవియట్ రష్యాలో శిక్షణను ముగించుకొనిన 50 మంది భారతీయ పైలట్లు బుధవారంనాడు స్వదేశానికి తిరిగివచ్చినట్లున్నారు. రష్యా నుండి భారత దేశం ఖరీదు చేసిన టి యు-124 జెట్ లైనర్ సోవియట్ విమానాలు నడపడంలో వారు శిక్షణపొందారు.

సోవియట్ విమానాశ్రయాల పాఠశాలలో శిక్షణపొందడానికి 32దేశాలనుండి యువకులు ఇక్కడికి వచ్చారని సోవియట్ సివిల్ ఎయిర్ లైన్స్ అధికారి సోవియట్ వార్తాసంస్థ టాస్ విలేకరికి చెప్పారు. ఈ విద్యార్థులలో యెక్కువమంది వర్తమాన దేశాలైన ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాల నుండి వచ్చారు.

ఈ నెల 26 వ తేదీన సంజీవయ్య రాక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7

కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ డి. సంజీవయ్య ఈ నెల 26 వ తేదిన మధ్యాహ్నం 3-55 గంటలకు న్యూఢిల్లీ నుండి హైదరాబాద్ వస్తారు. ఆ రోజు హైదరాబాద్‌లో ఆగి మరుసటిరోజు సాయంత్రం 6-25 గంటలకు విమానంలో ఢిల్లీ వెడతారు.

నాగార్జునసాగర్ కు అదనపునిధుల విషయమై కేంద్రం యోచన

లోక్‌సభలో ఆంధ్రసభ్యులకు కె.ఎల్.రావుహామీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7 (పిటిఐ)

నాగార్జునసాగర్ ప్రాజెక్టును పూర్తి చేయడానికి అదనపు నిధులను సమకూర్చే విషయం కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా యోచిస్తున్నదని ఇరిగేషన్ శాఖ మంత్రి డాక్టర్ కె.యల్. రావు ఈ విషయంలో ఆందోళన వ్యక్తపరచిన ఆంధ్ర పార్లమెంటు సభ్యులకు హామీ ఇచ్చారు.

ఇంకా ఇతర లోక్‌సభలో శ్రీమతి విమలాదేవి నేడు ఈ విషయమై ప్రశ్న వ్యవధి ప్రశ్న అడిగారు. నిధులకొరత కారణంగా ప్రాజెక్టుపనిలో మందకొడితనం, ఇంజనీర్ల రిక్రూటింగు మెటు జరుగుతూ ఉండడం నిజమేనా అని సభ్యులు ప్రశ్నించారు.

నిధులు సమకూర్చే విషయం ఆర్థిక మంత్రి, ఇరిగేషన్ మంత్రి విస్తృతోయత ప్రకటించిన విషయం వాస్తవమేనా అని శ్రీ ఎం. తిరుమలరావు అడిగారు. అత్యవసర ప్రాధాన్యంగల ప్రాజెక్టుగా పరిగణించి త్వరలో పూర్తిచేయడానికి చర్యలేవైనా గైకొంటున్నారా అని అయన ప్రశ్నించారు.

ప్రభుత్వం పై ప్రశ్నలు ఫలితంగా ప్రాజెక్టు పనులకు నిధి వదలడం కూడా నిలిచిపోయినమాట నిజమేనా అని శ్రీ ఎన్. జి. రంగా ప్రశ్నించారు.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంపట్ల సవతి తల్లి ప్రేమ చూపుతున్నదని శ్రీ పి. వెంకటసుబ్బయ్య అన్నారు. తిరుగు రాష్ట్రాలకు ఒక్క ధాన్యంగింజ కూడా సంపదన్నంత తీవ్రపరిస్థితి ఈ పైఖరి ఫలితంగా రాష్ట్ర ప్రజలలో వ్యాపించిన మాట నిజమేనా అని కూడా అయన ప్రశ్నించారు.

డాక్టర్ కె.యల్. రావు ప్రశ్నలకు సమాధానమిస్తూ అనేకట్ట పనిలో పనులు చేసే విషయం కేంద్రం పరిశీలిస్తున్నదని, నష్టాలాలం తత్వాత పూర్తి కాగలదని, కాలువలకు వచ్చేయేటమండి నీటి సరఫరా ప్రారంభం కాగలదని సభ్యులుచేసిన ఇతర సూచనలను ఆపోర వ్యవహారాలు మంత్రి దృష్టితీసుకుపోగలనని అన్నారు.

ప్రధానికి ముఖ్యమంత్రి అభ్యర్థన

నాగార్జునసాగర్ ప్రాజెక్టు పని సాగుతూ ఉండడానికి అదనంగా ఆర్థిక సహాయం చేయవలసిన తక్షణ అవసరాన్ని గురించి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, ప్లానింగ్ మంత్రి శ్రీ అశోక్ మెహతాకు నివేదించనున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ఢిల్లీనుండి వచ్చిన తత్వాత నేడిక్కడ చెప్పారు. అనుకూల నిర్ణయం త్వరలోనే అరుగగలదని ముఖ్యమంత్రి తన అభిప్రాయం వెల్లడి చేశారు.

రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన అధికారుల బృందం ఇదే సందర్భంలో నిన్న ఇక్కడినుండి ఢిల్లీకి బయలెర్రి వెళ్ళింది. ప్రాజెక్టు నిర్మిత పథకం ప్రకారం నిర్ణయించిన 12 కోట్ల మేరకైనా అదనపు సహాయం అవసరమని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది.

ముఖ్యమంత్రి నేడు మధ్యాహ్నమే ఢిల్లీనుండి ఇక్కడికి తిరిగి వచ్చారు.

తుంగభద్ర కాల్వకు తొనిక కాపాలా

నిజయవాడ, సెప్టెంబర్ 7

తుంగభద్ర హెడ్ స్లూయీస్ వద్ద ప్రధాన మైన కాల్వలకు నైనికుల కాపలా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అని తులు. శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడు ప్రధాని ఇందిరా గాంధీకి విజ్ఞప్తి చేశారు.

బల్గేరియా నుండి 150 లక్షల డాలర్ల ఆర్థిక సహాయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7 (పిటిఐ)

బల్గేరియా ఇండియా కు 150 లక్షల డాలర్ల రుణాన్ని ఇవ్వజూపినదని ఇక్కడి యూగోస్లావియా రాయబారి నేడిక్కడ వెల్లడించారు. బల్గేరియా ఆర్థిక సహాయమివ్వడం ఇదే మొదటి సారి బల్గేరియా సహాయాన్ని ఇండియా అంగీకరించింది.

సమితి ఆర్థిక విషయాల సంఘం అధ్యక్షునిగా పార్థసారథి ఎన్నిక

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 7 (పిటిఐ)

ఐక్యరాజ్యసమితి ఆర్థికవ్యవహారాల లోపాలు మం అధ్యక్షుడుగా సమితిలోని భారత ప్రతినిధి శ్రీ టి. పార్థసారథి ఎన్నికైనారు.

పదిదేశాలకు ఈ కమిటిలో సభ్యత్వం ఉన్నది.

సమితి బడ్జెలు, సభ్యత్వదేశాలు ఇచ్చే విరాళాలను గురించి ఈ సంఘం జనరల్ అసెంబ్లీకి సలహాలు ఇస్తుంది.

లోక్‌సభలో ముగ్గురు సభ్యుల వాకౌట్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7 (పిటిఐ)

బియ్యం రవాణాలో కుంభకోణం నేసి లక్షలాది రూపాయలు కొట్టివేసిన పసిశిపిప్పింగ్ కంపెనీ వ్యవహారాన్ని గురించి ప్రశ్నలడగడానికి అవకాశ మివ్వనందుకు నిరసనగా నేడు లోక్‌సభ నుండి మధులిమాయే తో నలుగురు ఎస్ ఎస్ పి సభ్యులు వాకౌట్ చేశారు.

సభా కార్యక్రమాలలో తెర్చిన వెంటనే సభాధ్యక్షుని కూడా ప్రశ్నలడగ నివ్వనని అప్పుడు అధ్యక్షస్థానంలో ఉన్న డిప్యూటి స్పీకర్ శ్రీ కృష్ణమూర్తి రావు అన్నారు.

వాతావరణం బాగు లేక ప్రధాని, కామరాజ్ శ్రీనగర్ వెళ్లలేనిస్థితి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7

జమ్మూ కాశ్మీర్ ప్రదేశ్ కాంగ్రెస్ పరమపదోపాధ్యక్షులలో పాల్గొనడానికి శ్రీనగర్ వెళ్ళిన ప్రధాని ఇందిరాగాంధీ కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్ వాతావరణం బాగాలేని కారణంగా వారి విమానం అక్కడ దిగడానికి వీలు లేక ఢిల్లీకి తిరిగి వచ్చేశారు.

ప్రధాని వాతావరణం బాగుపడ్డాక లేదో ఎప్పుడో శ్రీనగర్ వెడతారు

గోదావరికి వరదలు: రాజమండ్రిలో పల్లపు ప్రాంతాలు జలమయం

రాజమండ్రి, సెప్టెంబర్ 7 పిటిఐ

గోదావరి వరదలువచ్చి నేడు పట్టణంలోని పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. నేడు సాయంత్రం 6 గంటలకు ధవళేశ్వరం వద్ద నది నీటిమట్టం 68.7 అడుగులకు పెరిగింది. ఇది ప్రమాద మార్కుకి (లేక్ అడుగులు) రెండడుగులు తక్కువ. ధవళేశ్వరం అనకట్ట వద్ద నీటిమట్టం 17-16 అడుగులు ఉన్నది.

లంకలు, బిడ్డికి ఎగువనఉన్న కేమళాయి మెట్టవద్ద నివసిస్తున్న సుమారు 50 కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ మెట్ట ప్రాంతంలోని నీరులలో మొత్తంతోలుతునీరు ప్రవహిస్తున్నది. పుష్పగిరి ఘాట్ జలమయమైనది. రాజమండ్రి దక్షిణభాగంలోని పల్లపు ప్రాంతాలలో నివసిస్తున్న కార్మిక కుటుంబాలను ముడుగరల్స్ స్కూలుకు చేర్చి తత్వాత వారిని అక్కడికి దూరంగాఉన్న గవర్నమెంట్ ప్రెయిసింగ్ కాలేజికి మారాలి.

గరల్స్ స్కూలువరదనీటిలోను కాగలదన్న ఉద్దేశంతో స్కూలులో ఉన్నవారిని దూరంగాఉన్న గవర్నమెంటు ప్రెస్‌కి, కాలేజీకి తరలించారు.

వరదల కారణంగా ఇళ్ళు కాళీ చేసి పరిశీత ప్రాంతాలకు వచ్చిన కుటుంబాల వారికి ప్రభుత్వం ఉచిత భోజన సదుపాయాలను కల్పిస్తుందని సబ్ కలెక్టర్ శ్రీ కె.ఆర్. వేణుగోపాల్ విలేకరులకు తెలిపారు.

ధవళేశ్వరం, పురుషోత్తమపట్నం వరకుగల 26 ప్రక్క నది ఎమర్జెన్సీ ప్రాంతాన్ని ఎలక్ట్రిక్ పోలీసు శాఖ అధికారులు కాపాడుతున్నట్టు అయన వెలడించారు. గోదావరి వరదగట్టు పటిష్టంగాఉన్నట్టు సబ్ కలెక్టర్ శ్రీ వేణుగోపాల్ చెప్పారు.

మీకాంగ్ వరదల్లో మృతులసంఖ్య 300కు పెరుగుదల

బ్యాంకాక్, సెప్టెంబర్ 7 (ఎ.ఎఫ్.పి)

మీకాంగ్ నది వరదలలో మృతుల సంఖ్య 800కు మించినట్టు వెలడ్కాడికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

ఈశాన్య భాగంలో ఇంత పెద్దపెట్టు వరదలు రావటంఇదివరకు సంభవించలేదు. వరదలవల్ల తలిసినవారు 60లక్షల మంది దగ్గరకైనా ఉంటుంది. 8 లక్షలమంది నిర్వాసితులైనారు.

మీకాంగ్ పరివాహప్రదేశాన్ని ఉన్న గాంగ్ బాయ్ ఇంకా భయావహమైనట్టు భారీ రేయిం బారు.

ప్రధాని ఇందిరపై ఆరోపణలు

రాజ్యసభ అధ్యక్షుని సూచనపై రాజ్ నారాయణ్ ఉపసంహరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7 (పిటిఐ)

ప్రధాని ఇందిరాగాంధీపై తన ఆరోపణలను రాజ్యసభలో నేడు శ్రీ రాజ్ నారాయణ్ ఉపసంహరించుకొన్నారు.

ఈ ఆరోపణలు యథార్థం కాదని ప్రధాని పునరుద్ఘాటించారని, దాని దృష్ట్యా శ్రీ రాజ్ నారాయణ్ వాటిని ఉపసంహరించుకోవాలని, సభాధ్యక్షులైన డాక్టర్ జాకీర్ హుస్సేన్ కోరారు.

సభాధ్యక్షులపట్ల గౌరవ భావంతో ఆరోపణలను ఉపసంహరించుకొంటున్నట్టు శ్రీ రాజ్ నారాయణ్ ప్రకటించారు.

శ్రీ రాజ్ నారాయణ్ పై గల వారంలో తాను తెచ్చిన హక్కుల తీర్మానాన్ని సభా నాయకుడు శ్రీ జగ్జీవన్ రామ్ ఉపసంహరించుకొన్నారు.

ఖాసి ప్రాంతంలో తిరుగుబాటు జరిపించడానికి పాక్ కుట్ర

ప్రభుత్వం తగుజాగ్రత్త చర్యలు గైకొన్నదని లోక్‌సభలో ఉపమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7 (యు ఎన్. ఐ)

ఖాసి-జైంతియా పర్వత ప్రాంతాలలో తిరుగుబాటు జరిపించడానికి పాకిస్తాన్ కుట్రచేస్తున్నదనే వార్తలు ప్రభుత్వ దృష్టికి వచ్చినవని హోమ్ శాఖ ఉపమంత్రి శ్రీ వి. సి. శుక్లా నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ వెల్లడించారు.

మిజో పర్వత ప్రాంతాలలో ఇటీవల జరిగిన తిరుగుబాటు పద్ధతిలోనే ఖాసి-జైంతియా ప్రాంతంలో కూడా జరిపించడానికి కుట్రజరిగినట్టు ప్రభుత్వ దృష్టికి వార్త వచ్చినదని అయన వివరించారు.

ఈ పరిణామాలు ప్రభుత్వానికి తటస్థమైనవి, సరిహద్దులభద్రత విషయంలో ప్రభుత్వం తగు జాగ్రత్త చర్యలు గైకొన్నదని శ్రీ మిశ్రా వెల్లడించారు.

1500మంది ఖాసీలు (ఖాసీ పర్వతాలు) తూర్పు పాకిస్తాన్‌లో మిలిటరీ శిక్షణపొందినట్లు కూడా ప్రభుత్వదృష్టికి వచ్చినదని శ్రీ మిశ్రా చెప్పారు.

కాశ్మీర్ ఆక్రమణకు యత్నించే శక్తులకు తీవ్ర ప్రతిఘటన

ప్రదేశ్ కాంగ్రెస్ తొలి మహాసభ హెచ్చరిక

శ్రీనగర్, సెప్టెంబర్ 7 (పిటిఐ)

భారతదేశంలో అంతర్భాగంగా కాశ్మీర్ అభివృద్ధి చెందగలదనే తమ అచంచల విశ్వాసమని జమ్మూ కాశ్మీర్ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రకటించింది.

నిన్న తొలిసారిగా జరిగిన మహాసభకు 12 వేలకు పైగా ప్రతినిధులు హాజరైనారు. సభ్యుల హర్షధ్వానాల మధ్య ఆ ప్రకటనతో కూడిన తీర్మానాన్ని మహాసభ ఆమోదించింది.

భారతదేశంలో కాశ్మీరు వాస్తవంగా విలీనంకాగా, దానిని మార్చడానికి దోహదించకుండా కొన్ని విదేశ శక్తుల మద్దతుతో పాకిస్తాని పాలకులు యత్నించడం శోచనీయమని అతిర్మానంలో పేర్కొన్నారు.

ఆ పరిస్థితికి భంగం కలిగించడానికి లేదా మార్చడానికి జరిగే యత్నాలను సంపూర్ణమైన శక్తితో ప్రతిఘటించడం తథ్యమని మహాసభ హెచ్చరించింది.

పాకిస్తాన్ ఆక్రమణలో ఉన్న కాశ్మీర్ విషయాన్ని ప్రస్తావిస్తూ "యుద్ధ విరమణ శ్రేణి" అవలంబిస్తున్న మన పోరు లో విముక్తి పొందించేవరకూ జమ్మూ కాశ్మీర్ ప్రజల ప్రాధాన్యత అసంపూర్ణంగానే ఉంటుందని అతిర్మానంలో పేర్కొన్నారు. ఆ ప్రాంత విమోచనకు తీవ్రంగా కృషి కొనసాగిస్తూనే ఉంటామని మహాసభ తమ తీర్మానంలో పేర్కొన్నది.

అక్టోబర్ లో నాసర్ భారత పర్యటన

కైరో, సెప్టెంబరు 7 పిటిఐ

అక్టోబరు వెలలో న్యూఢిల్లీలో జైత్రరాజ్య శిఖరాగ్ర సభ ముగిసినవెంటనే జాతి ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు జామర్ మరికొద్దిరోజులు భారతదేశంలో ఉండాలని కోరుతూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ పంపిన ఆహ్వానాన్ని అయన అంగీకరించారని ఇక్కడ అధికార వర్గాలవారు చెప్పారు.

నాసర్ పర్యటన కార్యక్రమం వివరాలను రూపొందిస్తున్నారని ఈవర్గాలవారు తెలిపారు. నవంబర్ మొదటి వారంలోనే జరగనున్న అభివృద్ధిదేశాల శిఖరాగ్ర సభకు కొంత ముందుగానే నాసర్ నిరిపోవలసి ఉన్నందున అయన భారతదేశంలో నాలుగైదు రోజుల కంటె ఎక్కువ ఉండలేక పోవచ్చునని అనుకుంటున్నది.

భారతదేశ పర్యటనలో అయన కైరు కూరులోనిహా దుస్తుల్ విమాన కర్మాగారాన్ని హిందుస్తాన్ మెషీన్ టూల్స్ ఫ్యాక్టరీని మరికొన్ని ప్రధాన పారిశ్రామిక సంస్థలను సందర్శించవచ్చునని భావిస్తున్నారు.

భారత, ఐక్య అరబ్ రిపబ్లిక్ మధ్య వాణిజ్య సంబంధాల పెంపుదలకు అవకాశాలను గురించి కూడా నాసర్ పర్యటన సందర్భంలో చర్చలు జరుపుతారు.

సైనిక ప్రతినిధుల సమావేశానికి భారత ప్రతిపాదన

పాక్ ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7 పిటిఐ

ఉభయ దేశాల సైనిక ప్రతినిధుల సమావేశం ఏర్పాటుచేయాలన్న భారత ప్రతిపాదనను పాకిస్తాన్ ప్రభుత్వం పరిశీలిస్తున్నదని పాక్ రేడియో నేడు ప్రకటించింది.

ఈ ప్రతిపాదనను పాకిస్తాన్ అంగీకరించటం జరిగితే సమావేశం న్యూఢిల్లీలో ఏర్పాటు అవుతుంది.

కాశ్మీర్ ఒప్పందంరీత్యా భారత దేశం ఈసమావేశాన్ని ప్రతిపాదించింది.

గజేంద్ర గడ్కర్ పరిశీలనాంశాలు కార్య నిరాకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7 పిటిఐ

ఉద్యోగుల కరువుభత్యం సమస్యను పరిశీలిస్తున్న గజేంద్రగడ్కర్ కమిషన్ పరిశీలనాంశాలను మార్చే వరకే లేదని రాజ్యసభలో నేడు ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా అన్నారు.

పేకమిషన్ పార్యులాలను సరించి వెలకు 400 పైబడిన వేతనం పొందేవారికి కరువుభత్యాన్నికూడా వర్తింపచేయాలన్న సూచనను అయన తిరస్కరించారు.

లోక్‌సభ సమావేశాలు వాయిదా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7

లోక్‌సభ నేడు నిరవధికంగా వాయిదా పడినది.

క్షమాపణలు కోరడం సమర్థనీయం మేసట

ఇదివరకటి దృష్టాంతాలు పేర్కొంటూ లోక్‌సభలో ఆర్థికమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7 (పిటిఐ)

కలకత్తాకు చెందిన ఆర్ డిగ్నమ్ అండ్ కంపెనీ ముఖ్యభాగస్వామైన శ్రీ బి. పి. రాయ్ గ్యాసోలిన్ ఎగుమతి మేటు డై రెక్టరేటు పోలాచేసిన విషయంలో అయనకు క్షమాపణ చెప్పకొంటూ లేఖ వ్రాయడం సభ జేసిన ఆర్థికమంత్రి శ్రీ శచీంద్ర చౌదరి నేడు లోక్‌సభలో సమర్థించారు.

లోక్‌సభలో పెద్దఅలజడికి కారణమైన ఈ విషయంపై ఆర్థికమంత్రి నేడు ప్రకటన చేస్తూ న్యాయ వ్యవహారాలలో లోక్యత లేనుకోవడం ఎంతమాత్రం అరగలేదన్నారు.

పరిపాలనాధికారాలు వినియోగించే అధికారం మంత్రికి ఉన్నదని, లోగడ కూడా పోదాలు జరిగినప్పుడు అట్టి మాలేవి జరగలేదని, ప్రదేశపడతం లోపే సంభవించిన వ్యక్తులకు క్షమాపణలు చెప్పుకున్న విదర్భకు లున్నాయని ఆర్థికమంత్రి అన్నారు.

పోదాలవిషయంలో తాను లోక్యత లేనుకున్నానడం పరిశీలనాదని అయన అన్నారు.

కంపెనీపై కేసు విచారణ పెండుతూనే ఉన్నదనికూడా అయనఅన్నారు.

త్రిపుర ముఖ్యమంత్రి సింగ్‌పట్ల అసెంబ్లీలో విశ్వాసం ప్రకటన

అగర్తలా, సెప్టెంబర్ 7 పిటిఐ

త్రిపుర ముఖ్యమంత్రి శ్రీ ఎస్. ఎల్. సింగ్‌పట్ల నిన్నటి రోజున రాష్ట్ర అసెంబ్లీలో పూర్తిస్థాయిలో విశ్వాసం ప్రకటించారు.

గత మార్చిలో మంత్రివర్గంలోని రాజీనామా చేసిన ఛత్రవృద్ధిశాఖ మాజీ మంత్రి శ్రీ ఎస్. ఎం. గుప్త మినహా కాంగ్రెస్ అసెంబ్లీ పార్టీకి చెందిన సభ్యులు అందరు హాజరైనారు.

కమ్యూనిస్టు పార్టీకి చెందిన 11మంది సభ్యులు నిన్నటిరోజున కూడా అసెంబ్లీ సమావేశాలకి ఇతర రోజులలో వలెనే హాజరు కాలేదు.

అగర్తలాలో ఇటీవలజరిగిన ప్రాంతీయ అల్లరుల కారణంగా మధ్యతరగతి రాజీనామా చేసిందని ప్రధాన మైన పుకారు లను పురస్కరించుకొని ముఖ్యమంత్రి మంత్రివర్గం పట్ల విశ్వాసం ప్రకటించే తీర్మానం ప్రవేశపెట్టవలసిన అగత్యం తీర్మరించింది.

ఈ నెల 12 న రిక్షా డ్రయివర్ల సమ్మె

హైదరాబాద్, సెప్టెంబర్ 7 (ఎ. ఎన్. ఎస్)

తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులు పరిష్కరించేట్టు ఒత్తిడి తెచ్చే నిమిత్తం ఈ నెల 12వ తేదీన సమ్మెజరపాలని నగర రిక్షా డ్రయివర్ల సంఘం నిర్ణయించింది.

ఈనెల 12వ తేదీ ఉదయం 6గంటల నుండి సమ్మె నిర్ణయం అమలులోకి వస్తుంది పోలీసుల జాగరూకతతో తమకు విముక్తి కల్పించాలని, లైసెన్స్ విభాగంలోని అవినీతిపరులైన అధికారులపై చర్యలు గైకొనాలనేవి వారి ప్రధానమైన కోర్కెలు. సమ్మెజరుగు ఉదయం 11గంటలకు లారీబార్ నుండి సచివాలయం వరకు రిక్షా డ్రయివర్లు ఊరేగింపుగా వెళ్లారు శ్రీయతులు జి. వెంకటస్వామి టి అయ్యా యు. ఎం రసిద్ యం. యం. హాషిమ్ దూతలాగా ప్రభృతులు ఊరేగింపునకు నాయకత్వం వహిస్తారు.

పంచాంగం

గురువారం, సెప్టెంబరు 8

వ్యక్తిత్రి లాంధ్రమాన విశాఖవి భామ సంవత్సర నిజ శ్రావణ కృష్ణ అష్టమి సాయంత్రం గం. 7-32 నిల వరకు తదుపరి నవమి రోహిణి ఉదయం గం. 10-46 నిల వరకు తత్పశ్చాత్ మృగశిర వ్యజ్యం సాయంత్రం గం. 4-28 నిల నుండి గం. 6-03 నిల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా అశుభము. ఉదయము క్షౌరకర్మ సంబంధ విషయములకూ, వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు భూములు కొనగోలు చేయుటకూ ఉద్యోగ ప్రయత్నములకూ శుభము కాదు.

మధ్యాహ్న పాయం సమయములు ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ, వ్యాపారలేవనకూ, వ్యాపార సంబంధ విషయములకూ విలువైన వస్తువుల కొనగోలుకూ, బంధుమిత్రుల నుండి సహాయాపేక్షకూ శుభములు.

వ్యాపారరంగం:- మా వెలు మాని గింజలు ధర హెచ్చును, వెండిధర యథాతథముగా నుండును బంగారము ప్రతి, జనపనార, స్టాకులు, షేర్లు ధర తగ్గును.

ఆంధ్రభూమి

గురువారం 8, సెప్టెంబర్ 66

రాజకీయ శాస్త్రంలో రాగమాలిక

క్రమ్యూనిస్టు మత ప్రవక్త కారల్ మార్క్స్ సూత్రీకరించిన పద్ధతిలో కాకపోయినా, వర్గ చైతన్యం రానురాను మన దేశంలో ఉగ్ర రూపం దాల్చి రాజకీయాలనూ, సాంఘిక జీవితాన్ని సంక్షుభితం చేస్తున్నది. దేశంలో ఎక్కడికక్కడ తల యెత్తుతున్న వికృత సంఘటనలకూ మార్క్స్ సిద్ధాంతాలకూ ఎక్కడా సంబంధం లేకపోవచ్చు. ఆ మాట కొస్తే మార్క్స్ జోస్యం చెప్పిన పద్ధతిలో ప్రపంచంలోని ఏ దేశంలోనూ కమ్యూనిజం రాలేదు. ఆర్థికశాస్త్రంలో మార్క్స్ సిద్ధాంతాలు కొత్త అధ్యాయాన్ని తెరిచినమాట యథార్థం. అతని మౌలిక ప్రతిభను ఆర్థిక శాస్త్రవేత్తలెవరూ కాదనలేదు. ఏతే అతడు ఊహించినదానికి వ్యతిరేకంగా చరిత్ర నడిచి, మొదట సోవియట్ రష్యాలోనూ, పిమ్మట చైనాలోనూ కమ్యూనిస్టు వ్యవస్థ ఏర్పడింది. అతని అంచనాలు తారుమారైనాయి ఆయన కలలుగన్న కమ్యూనిజానికీ, తదుపరిరష్యా చైనాలు ఉత్పత్తి చేసిన కమ్యూనిజానికీ, ఉత్తర దక్షిణ ధృవాల మధ్య ఉన్నంత వ్యత్యాసం ఉన్నది.

ఈ విషయాన్ని పేర్కొనడానికి కారణాలున్నాయి. వర్గ సంఘర్షణ, క్రమానుగతంగా "ప్రభుత్వం" అనే వ్యవస్థ హరించిపోవడం, అవి రెండూ మార్క్స్ కలలుగన్న నవసమాజానికి మూల స్తంభాలు. వర్గ సంఘర్షణ బీజాలను కమ్యూనిస్టుదేశాలు సమూలంగా తుడిచి పెట్టివేశాయి. మూలవేళ్ల నుండి పీకి పారవేశాయి. ఏతే వర్గాలసేవి లేకపోలేదు. పాలకులు. పాలితులు అనే రెండు వర్గాలను స్థిరీకరించి పాలితులు నోరు మెదపడానికి వీలులేని నిరంకుశవిధానాన్ని ఏర్పాటు చేశాయి. ఇటువంటి వ్యవస్థ చరిత్రలో కొత్తకాదు రోమన్ సామ్రాజ్యపు మహోన్నత దశలో పాలకులు, పాలితులు అనే రెండు వర్గాలుండేవి నేటి కమ్యూనిజమ్ కూడా అదే పద్ధతిని అనుసరిస్తున్నది పేరు తేడాగాని పాలిత వ్యవస్థను పునరుద్ధరించింది. అనగా వర్గాలున్నాయిగాని సంఘర్షణ లేదు. అలాగే "ప్రభుత్వం" అనే వ్యవస్థ అంటిపోవడం అటుంచి త్రివిక్రమరూపం దాల్చి ప్రతి వ్యక్తినీ గుప్పెటలో పెట్టుకునే మహత్తర శక్తిని సంతరించుకున్నది ఆ విధంగా మార్క్స్ మూల స్తంభాలు రెండూ ఆదిలోనే కూలిపోయాయి.

మన దేశం సంగతేమిటి? అది వివరించడానికే పై ఉపోద్ఘాతాన్ని చెప్పవలసి వచ్చింది. లోపాలు ఎన్ని ఉన్నా, రాజకీయంగా మనది ప్రజాస్వామ్యవ్యవస్థ. అంతవరకూ ఎవరూ కాదనలేరు. ఇక్కడ వర్గసంఘర్షణకు తావు ఉండకూడదు. ఐతే కాంగ్రెస్ పార్టీలోని రెండు అసమర్థతలవల్ల యిక్కడ విచిత్ర పరిణామాలు తలెత్తడమే కాక, సాంఘిక, రాజకీయ సంక్షోభం ఎక్కువవుతున్నది. ఇరవై యేళ్ళు అవిచ్ఛిన్నంగా పరిపాలించినా, కాంగ్రెస్ పాలకులు నిండైన నియంతృత్వాన్ని అలవరచుకోలేకపోయారు. సగం నియంతలుగా మాత్రమే ప్రవర్తిస్తున్నారు. పోనీ— ప్రజాస్వామ్యపు విలువలకు కట్టుబడిఉన్నారా అంటే అదీ లేదు. అది కొంచెం. యిది కొంచెం రంగరించి సమయానుకూలంగా కాలక్షేపం చేస్తున్నారు.

ఫలితం?— ఎక్కడికక్కడ వర్గ చైతన్యం రెచ్చిపోతున్నది. ఆయా వర్గాలు ఎవరితో సంఘర్షించాలో తెలియక అయోమయంలో పడి ప్రతి వర్గమూ ప్రభుత్వంతో సంఘర్షిస్తున్నది. లేదా స్వార్థాన్ని ఆదర్శంగా భావించి తమ కోర్కెల పేరిట ఆందోళనలను లేవదీస్తున్నది. వెరసి పరిణామం అరాజకం. క్రమశిక్షణారాహిత్యం. విద్యార్థులు చిన్నకారు ప్రభుత్వోద్యోగులు, కర్షకులు, కార్మికులు, స్వర్ణకారులు, వైద్యులు ఆఫీసర్లు, కిరాణా వర్తకులు. క్యాపిటలిస్టులు, మహిళలు, ఒకొక్క కులానికి చెందిన వారు — అమాంబాతు అందరూ వర్గాలుగా ఏర్పడి దుమారం లేవదీస్తున్నారు. అనుదినం ఏదో ఒకవర్గం అట్టలు పట్టుకుని ఊరేగుతూనే ఉంటుంది.

వర్గ చైతన్యం వెల్లివిరుస్తున్నదిగాని, వర్గ సంఘర్షణకు ఆస్కారం లేదు, అంతా అయోమయం. పైగా యీ వర్గాలన్నీ సమయానుకూలంగా కలిసిపోతూంటాయి; విడిపోతూంటాయి. వీరిలో ఎవరినీ అసంతృప్తి పరచడానికి జంకే ప్రభుత్వం తాత్కాలికమైన చిట్కాలవలంబించి అందరినీ కొంతకొంత సంతృప్తి పరుస్తూంటుంది. ఒకొక్కప్పుడు మొండికేతి న్యాయమైన కోర్కెలను కూడా నిరాకరించి కఠినంగా ప్రవర్తిస్తుంది. నిర్దిష్టమైన సూత్రాలుగాని, సిద్ధాంతాలుగాని లక్ష్యాలుగాని ఉండవు.

ఈ గందరగోళం నుండి జనిస్తున్న అవాంఛనీయ పరిణామాలేమిటి? స్వార్థపూరితమైన వర్గ చైతన్యం ప్రకోపించి ఎక్కడికక్కడ క్రమశిక్షణ నశిస్తున్నది.

విద్యార్థులు చదవరు; డిగ్రీలకోసం అడదారులు వెతుకుతారు; చీమ చిటుక్కుమంటే సమ్మెచేస్తారు; రాళ్ళు విసురుతారు; బస్సులు మొదలైనవి తగలబెడతారు. డాక్టర్లు వృత్తి విలువలను పాటించరు. ధర్నాన లక్కచేలత్యంగా పెట్టుకుంటారు. సంఘాలుగా ఏర్పడి కోర్కెల పట్టికను తయారు చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తారు. పత్రికలు ప్రజలతోగాని, ప్రభుత్వంతోగాని సహకరించరు ఎక్కడికక్కడ మడతపేచీలు వేసి ప్రభుత్వంతో కుస్తీపడతారు. పన్నుల ఎగవేతకు మార్గాలాలోచిస్తారు. ఉపాధ్యాయులు పాఠాలు చెప్పరు. ప్రభుత్వోద్యోగులు, ప్రయివేటు సంస్థల ఉద్యోగులు తమకు నిర్దేశించిన పని చెయ్యరు, కర్షకులు కార్మికులు కృషిచెయ్యరు.

ఈ పరిణామాలన్నింటి; యిందులో నిలువుగీతలూ అడ్డగీతలూ ఉన్నాయి. కులాల వారీ సంఘాలు, మతాలవారీ సంఘాలు తమ ప్రత్యేక హక్కులకోసం పోరాడుతాయి. వెనుకబడిన వారు అదొక ప్రత్యేక అర్హతగా ప్రకటించి, వెనుకబడి ఉన్నందుకుగాను సత్కరించబడాలంటారు. అగ్రగాములు తమ కోర్కెలను అతిముఖ్యంగా భావించాలంటారు, కోటీశ్వరులైన పారిశ్రామికులకు సహాయం కావాలి; నిర్ధనుడికి సహాయం కావాలి. మేధావిని ప్రత్యేకంగా చూసి అందలమెక్కించాలి. పరమశుంఠకు ప్రత్యేక రక్షణ కావాలి.

అందరూ ప్రత్యేకవర్గాలే అయాక. శేషించిన సాదా ప్రజానీకం ఎవరు? అలాంటి వారు మిగలలేదు. అందరికీ తమ తమ హక్కుల గురించి క్షుణ్ణంగా తెలుసు. ఈ దేశంలో అందరికీ హక్కులేగాని విధులు ఉన్నట్టు కనబడదు. విధులగురించి ఆలోచించడానికి వ్యవధి ఎవరికున్నది?

ఇంత వర్గ చైతన్యాన్ని అప్రయత్నంగా రెచ్చగొట్టిన ప్రభుత్వం ఏం చెయ్యాలో తోచక దిక్కులుచూస్తున్నది. ఎక్కడికక్కడ పెత్తందారుల హాయాంతప్ప, నిర్దిష్టమైన లక్ష్యాలతో, సూత్రాలతో పటిష్టంగా వ్యవహరించే ప్రభుత్వ వ్యవస్థ అసలే రానురాను నీరసిస్తున్నది. ఆర్థిక, రాజకీయ శాస్త్రాలలో యిదొక కొత్త ప్రయోగం. ఇది నియంతృత్వంకాదు. ప్రజాస్వామ్యం అంతకన్నా కాదు, సోషలిజమ్ కాదు, క్యాపిటలిజమ్ కాదు. ఈ వ్యవస్థకు నామకరణంచేసే బాధ్యతను భావి చరిత్రకారులకు వదలివేయడంసమంజసం.

రాత్రివేళ జరిగిన లోక్‌సభ సమావేశం

ప్రభుత్వం ఏర్పాటు చేసిన విందులో సభ్యులు పాల్గొనడానికి వీలుగా రాత్రి 9 గంటలకు సమావేశాన్ని గంట సేపు జాయిదా వేశారు.

రాత్రి 9 గంటల సమావేశం జరగడం మన పార్లమెంటు చరిత్రలో ఇది రెండవ సారి అని, 1951 సంవత్సరం జూన్ నెలలో అత్యంతకరమైన వస్త్రీకరణలు ప్రతిపాదించిన శ్రీ సి రాజగోపాలాచారి ప్రసంగపెట్టిన సందర్భంలో మొదటిసారి రాత్రి సమావేశం జరిగినదని శ్రీ హెచ్. వి. కామత్ నేడు జాపకం చేశారు.

సమావేశం ఉదయం 9 ప్రారంభమయిన తరువాత కొద్దిసేపట్లోనే సభ్యులకు రాత్రి సమావేశం సరదా తీరిపోయి, ఆలసిపోయి, నిద్రతో తూలుతూ ఉన్న పెక్కుమంది సభ్యులు సమావేశాన్ని జాయిదా వేయాలని పదే పదే అభ్యర్థించారు.

"పరిపాలనకునిద్రపస్తూఉన్నట్టున్నది. సమావేశాన్ని రేపటికాయిదా వేయటం మంచిది" అని యస్. జి. రంగా అన్నారు.

అసలు సమరణలో జరగాలు కూడా తెలుపులేని పరిస్థితులలో ఈ సవరణలను ఆమోదిస్తున్నామని శ్రీ రఘుబాధ సింగ్ అన్నారు.

"పరోవృద్ధులైన సభ్యులు నిద్రపోతున్నారు" అని భగవత్ఝా ఆజాద్ ప్రకటించగానే" ఈ యువకులకేమి చేసు ఎక్కువ హుషారుగా మెలకువగా ఉన్నాను" అని పరోవృద్ధులు డి. పి. శర్మ సమాధానమిచ్చారు,

అన్ని రాష్ట్రాలలోను పత్రికల సర్క్యులేషన్ పెరుగుదల

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6 1966వ సంవత్సరానికిగాను పత్రికల విషయాల రిజిస్ట్రార్ వారు వేరు వేరు పత్రికల సంచికల విషయమై రూపొందించిన వార్షిక నివేదికలో మునుటిసారిగా వార్తాపత్రికల నిర్వాహకులు సంబంధించి జరిగిన ప్రత్యేక పరిశీలన ఫలితాలను కొన్నింటిని పొందుపరిచారు. దినపత్రికలకు వచ్చే జాబితాలో, ప్రకటనల ద్వారా లభించేది ఎంతో మూలంగా పత్రికాసామ్రాజ్యంలో ఎంతభాగం ప్రభుత్వ ప్రకటనల ద్వారా సమకూరుతున్నదో, అంచనా కట్టేందుకు ఈ నివేదికలో ప్రయత్నించారు. వేరు వేరు రాష్ట్రాలలోనూ, బహుదీర్ఘకాలంగా వెలువడుతూన్న పత్రికలమీద అని జరిపిన పరిశీలనవల్ల మొత్తం 9 పత్రికలు గత ఒక శతాబ్దకాలానికి పైమించి వెలువడుతున్నట్లు వెల్లడియింది.

పత్రికా విషయాల రిజిస్ట్రార్ రూపొందించిన ఈ పదవ నివేదికలో 1966 ఆగస్టు-డిసెంబర్ నెలలలో సంభవించిన పాకిస్తాన్ దురాక్రమణ చర్యల వల్ల, భారత దేశం ఎలా పిటిన రక్షణ చర్యలవల్లా దేశంలో దినపత్రికలపై ఎటువంటి ప్రభావం వ్యక్తమయిందీఅన్న విషయమై ప్రత్యేక పరిశీలన పరిపారు. దేశంలో పత్రికల సంచికలవ్యాప్తినీ గురించి ఇదేవిధ కోణసారి అరవై పరిశీలన వివరాలు సేకరించడం ఏపత్రికలు ఏవిధంగా చలామణిఅవుతున్నాయి. దినపత్రికలు ఎలా పని చేస్తున్నాయీ, వాటి నిర్వహణ ఏ విధంగా వున్నది. పత్రికలకు వార్తలనందజేసే సంస్థలు పరస్పరంగా పనిచేస్తున్నాయీ, వార్తా పత్రికల కవసరమైన సాంకేతిక సరంజామా ఏ విధంగా వుంటున్నదీ అనే అంశాలను కూడా పొందుపరిచారు

సర్వత్రా అభివృద్ధి

దేశంలోని అన్ని రాష్ట్రాలలోనూ, సంస్కృతం మినహా, మిగతా ప్రధానమైన భాషలన్నిటిలోనూ, పత్రికల సర్క్యులేషన్ 1965లో పెరిగిన ఈ నివేదిక ప్రకారం 1965 లో వార్తా పత్రికలూ, సంచికలూ అన్నిరకాలవి దేశంలో మొత్తం 7 906 వున్నాయి. వీటిలో 526 దిన పత్రికలు. 1964 లో పత్రికలూ సంచికలూ అన్నిరకాల 8 161 వుండేవి. వాటిలో 514 దిన పత్రికలు. ఈ సంవత్సర కాలంలోనూ అగిపోయిన పత్రికలు 1148 టిని లెక్కలలోనించి తీసివేయడం మూలంగా వాటి సంఖ్య ఈ విధంగా తగ్గింది 'జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని వార్తా పత్రికలకు సంబంధించిన వివరాలను మొట్ట మొదటి సారిగా ఈ రిజిస్ట్రార్ నివేదికలో పొందుపరచడమైంది.

సర్క్యులేషన్ నివేదికలూ ప్రసార సంబంధమైన సంచికలువంటివి. 2 179 టితో సహా 1966వ సంవత్సరాలానికి దేశంలో, వార్తా పత్రికలూ, సంచికలూ అన్నిరకాలవి 10086 వున్నట్లు తేలింది.

సర్క్యులేషన్ తీరుతెన్నులు

ఇరవై భాషలలో వెలువడే దినపత్రికలతోసహా మొత్తం 48 భాషలలో వార్తా పత్రికలున్నాయి మన దేశంలో 1965లో వార్తాపత్రికల, సంచికల సర్క్యులేషన 6.5 శాతం పెరిగింది. లెక్కల వివరాలు తెలిపిన పత్రికల చరామడి మొత్తం 1వరులో 2 కోటి 17 లక్షలు 1964లో 2 కోటి 7 లక్షలు మాత్రమే వుండేది 1965లో వేరువేరు పత్రికల మొత్తం సర్క్యులేషన్ లో 29 2 శాతం 62 లక్షలు ప్రతులు కేవలం దినపత్రికలవే పత్రికలన్నిటిలోకి అగ్రస్థానం ఇంగ్లీషు పత్రికలది వాటిసర్క్యులేషన 56 లక్షల 27 వేలు హిందీ పత్రికల సర్క్యులేషన 39 లక్షల 71 వేలు. తమిళం 25 లక్షల 18 వేలు. దినపత్రికల సర్క్యులేషన్ లోకూడా ప్రథమస్థానం ఇంగ్లీషు పత్రికలదే హిందీ మలయాళం, తమిళ దినపత్రికలు రెండు, మూడు, స్థానాలు పహిస్తాయి.

ఇంగ్లీషు సర్క్యులేషన్ లో సహా 14 ప్రధానమైన భాషలలోని వార్తా పత్రికల మొత్తం సర్క్యులేషన 2 కోటి 7 లక్షల 30 వేలు. రాష్ట్రాలవారీగా చూసుకుంటే పత్రికల మొత్తం సర్క్యులేషన్ వివరాలు. మహారాష్ట్రకు అగ్రస్థానం. అక్కడి సర్క్యులేషన 48 లక్షల 20 వేలు. మద్రాసులో 39 లక్షలూ డిల్లీలో 24 లక్షల 90 వేలూ. పశ్చిమ బెంగాల్ లో 20లక్షల 90 వేలు.

1966లో వార్తా పత్రికలూ, వేరు వేరు సంచికలూ పెరిగి, 811 అగిపోయాయి, అంతకుముందు సంవత్సరం నిలచిపోయిన పత్రికలు 252. 1965లో 958 పత్రికలు కొత్తగా జయులు దేరినాయి. కొత్తగా మొదలైన పత్రికలలో అగ్రస్థానం, హిందీ పత్రికలది, ఆ భాషలో 281 పత్రికలు ప్రచురణ ప్రారంభించాయి

1966వ సంవత్సరాంతానికి సరకరణాల సంచికలుకలిసి దేశంలో 7832వున్నాయి వీటిలోకూడా అతి హెచ్చుసర్క్యులేషన ఇంగ్లీషు సంచికలదే. ఆ సంచికల సర్క్యులేషన్ 59 లక్షల 65 వేలు. హిందీ తమిళసంచికలు రెండు. మూడుస్థానాలు పహిస్తున్నాయి.

ఉమ్మడి యాజమాన్య సంస్థల తిగ్గుదల

1966 లో ఉమ్మడి యాజమాన్య సంస్థలు తగ్గిపోయినాయి. వాటి అర్థ్యాన వెలువడే పత్రికల సంఖ్యకూడా తగ్గింది. 187 పత్రికలను నడుపుతూవున్న ఉమ్మడి యజమాన్య సంస్థలు 6వ పనిచేసున్నాయి. ఇవి నడిపే పత్రికల సర్క్యులేషన్ 54 లక్షల 90 వేలు.

వేరు వేరు రాజకీయ పార్టీలలోనూ కాంగ్రెస్ పార్టీ 33 పత్రికలను నడుపుతున్నది భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన 18 పత్రికలూ ప్రజాసోషలిస్టుపార్టీ వరంగా 6 పత్రికలూ వెలువడుతున్నాయి.

భారత ప్రభుత్వంలోని వేరు వేరు శాఖలు కలిసి 227 సంచికలను వెలువరిస్తున్నాయి. ఇక రాష్ట్రప్రభుత్వాల వరంగా 169 సంచికలు వెలువడుతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యాన వెలువడుతూన్న మొత్తం 396 సంచికలలోనూ, 189 ఇంగ్లీషు, హిందీ సంచికలు 69

నిరుడు ఆగస్టు సెప్టెంబరు నెలలలో సంభవించిన పాకిస్తాన్ దురాక్రమణ మూలంగా, మన దేశంలోని 15 దిన పత్రికల సర్క్యులేషన రెట్టింపుకు పైగా పెరిగింది. మరో 20 పత్రికల సర్క్యులేషన 50 నుంచి 100 శాతం పెరిగింది ఈ దురాక్రమణ కాలంలో దాదాపు 90 పత్రికలు, 448 ప్రత్యేక అనుబంధాలనూ, ప్రచురణలనూ వెలువరించాయి.

1966వ సంవత్సరాంతానికి దేశంలో 526 దినపత్రికలున్నాయి. ఈ ఏడాది 28 దినపత్రికలూ, వారానికి మూడు సార్లు వెలువడే సంచికలు మూడూ కొత్తగా జయులు దేరినాయి 40 దినపత్రికలూ వారానికి రెండు, నాలుగు మూడు సార్లూ వెలువడే సంచికలు నాలుగూ అగిపోయినాయి. దినపత్రికలలో పెద్దా పెద్దవనుష్య హిందీ పత్రికలది అ భాషలో పత్రికలు 148 ఉర్దూ దిన పత్రికలు 78,

ఆంగ్లము దినపత్రికలు 56 మరాఠీలో 48, మలయాళంలో 40 వున్నాయి ఒక లక్ష పైచిలుకు సర్క్యులేషన్ గల పత్రికలు 18 వున్నాయి డిల్లీ కలకాలలోనూ మద్రాసు నగరాలు వాటిలోనే కలిపి. 111 దినపత్రికలు వెలువడుతున్నాయి. లెక్కలు తెలిసిన దినపత్రికలు 869 లోనూ వారానికి రెండుసార్లూ, మూడుసార్లూ వెలువడే సంచికలు 24 లోనూ కలిపి రు 6 461 పత్రికా రచయితలు పనిచేస్తున్నారు. పత్రికా రచనతో సంబంధంలేని ఇతర పనులలో కూడాచేరి దేశంలోని వారా పత్రికల సంస్థలలో, మొత్తం 26 వేల 800 మంది పనిచేస్తున్నారు.

ప్రకటనలలో నిష్పత్తి

దినపత్రికలకు వచ్చే మొత్తం ఆదాయంలో ఎంతభాగంప్రకటనలమూలంగా లభిస్తున్నదీ అన్నవిషయంతో మొదటి సారిగా పరిశీలించారు ఇందుకు సంబంధించిన వివరాలను 366 పత్రికలు సమకూర్చాయి. వీటిలో 148 పత్రికల మొత్తం ఆదాయంలో, 26 నుంచి 50 శాతం దాకా ప్రకటనల ద్వారా లభించినదై. 190 పత్రికల విషయంలో, వాటి మొత్తం ఆదాయంలో 50 నుంచి 75 శాతంవరకూనూ, 78 పత్రికల ఆదాయంలో, 20 శాతంకంటే తక్కువగానూ ప్రకటనల ద్వారా సమకూరింది 340 పత్రికలలోనూ, 16 పత్రికలకు ప్రకటనల ఆదాయంలో 76 శాతానికి మించి ప్రభుత్వం సరఫరానే అవుతోంది 34 పత్రికలకి ప్రభుత్వ ప్రకటనల ద్వారా 50 నుంచి 75 శాతంవరకూనూ 85 పత్రికలకి 26 మొదలు 50 శాతం వరకూనూ 94 పత్రికలకి 10 నుంచి 25 శాతం వరకూనూ లభిస్తుంది. పెద్ద పత్రికలలో హిందూ వాటికి ప్రకటనలద్వారా లభించే వరుమానంలో 10 నుంచి 15 శాతం ద్వారా ప్రభుత్వ తరఫునే నుట్టదని

ఇక సీమదినపత్రికలు 18న్న మొత్తం పోటులో వాళ్లవని తు లేదా అదుకు మించి ప్రకటనలలో పోటాయినాయి. 14 పత్రికలు ఉన్నచోటలో 40 మొదలు 50 శాతంవరకూనూ, 5 పత్రికలు 60 శాతానికి పైబడి ప్రకటనలకుగాను పోటాయిస్తూ వచ్చాయి

వార్తా సరసలూ, సిండికేట్ లూ

పత్రికలకు వార్తలనూ వాటాలనూ అందచేసే సంస్థల సిండికేట్లు గురించి ప్రత్యేకంగా పరిశీలన అరవడ నిరుడు మొదలయింది ఈ సమస్యలలో కూడా ఆ పరిశీలన కొనసాగిస్తారు పత్రికా సమాచార భారతీయులవార్తా సంస్థలు మూడింటిద్వారా మొత్తం 648 పత్రికలు, సంచికలూ సమాచారాన్ని పొందుతున్నాయి వీటిలో పి టి ఐ. ద్వారా వార్తలను పొందుతున్న పత్రికలు 389 హిందుస్థాన్ సమాచార్ సంస్థ వార్తలను సందజేస్తున్నది 98 పత్రికలకు ఇక 62 పత్రికలు యు. ఎన్. ఐ ద్వారా వార్తలను పొందుతున్నాయి. మన దేశంలోని వార్తాసంస్థలద్వారా విదేశాలలోని 6 వార్తాసంస్థలు అందజేసే సమాచారం ఇక్కడి పత్రికలకందుతున్నది

పత్రికలకూ సంచికలకూ వ్యాపారం అందజేసే సిండికేట్లు 8 ఉన్నాయి. 1965లో ఈ సంస్థలు 600 వార్తాపత్రికలకు వ్యాపారం అందజేశాయి. ఈ పత్రికలు 630 లలోనూ 339 దినపత్రికలు

పురాతన పత్రికలు

గడచిన మూడేళ్ళలో మన దేశంలో నడుస్తున్న పదేసి లక్షల జనాభాకు 17 పత్రికలు చొప్పున వెలువడుతున్నాయి. ఇక సర్క్యులేషన్ విషయంలో పదేసి వేల మంది జనాభాకు 1966లో సర్క్యులేషన 606 చొప్పునా 1964లో 509 చొప్పునా ఉండేటూ పచించింది 1960కు సంబంధించిన తొలి అంచనాల ప్రకారం సర్క్యులేషన్ 445 జనాభా నగటుసంఖ్యనుబట్టి లెక్కగట్టినట్లయితే భారత ఎక్కువ పత్రికలు వెలువడుతున్నవి. ఉర్దూ భాషలో సర్క్యులేషన్ గురించి 680 పత్రికలు అందచేసిన లెక్కలను 1966 లో పరిశీలించి చూడగా 5 68 210 ప్రతుల ద్వారా లెక్కలను పెంచి చూపినట్లు కలిగింది. 46 పత్రికల విషయంలో ఈ లెక్కలను పెంచిచూపడం మాటికనూరు శాతానికి పైగానేవుంది అయితే సర్క్యులేషన్ లెక్కలను పెంచిచూపే అలవాటు ఇటీవలి సంవత్సరాలలో బాగా తగ్గిపోయినట్లు కన్పిస్తూవుందని, ఈ పత్రికా సంస్థల రిజిస్ట్రార్ నివేదికలో పేర్కొన్నారు.

గూఢచారుల ఉదంతంపై ఆగస్టు 17నాటి ప్రకటనలో తప్పులున్నట్లుహోంశాఖ ఒప్పుకోలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7 (పి.టి.ఐ)

పాకిస్తాన్ గూఢచారులుగా పనిచేసినందుకై మోహన్ చౌధురి, ఎ.ఐ.సి.సి. కార్యాలయోద్యోగి అయిన సునీల్ దాస్ అనేవారిపై కేసు విషయంలో ప్రభుత్వం వ్యవహరించిన పరిశీలనట్లలోక సభలో నిన్న ప్రతిపక్ష సభ్యులేకాక, కాంగ్రెస్ సభ్యులు సైతం తీవ్ర అందోళన వ్యక్తపరిచారు.

ప్రభుత్వానికితెలిసిన అధికార ప్రతినిధి తప్పు సమాచారం తెలిపి "పత్రికకు అపోహ కల్పించినందుకు" సభ్యులు తీవ్ర ఆందోళనప్రకటిస్తూ, బిగ్గరగా అక్షేపణ తెలిపారు. చర్చలో జోక్యం కల్పించుకొని ప్రధాని ప్రసంగించిన రెండు నిమిషాల సేపటిలో కూడా సభ్యులు పలుప్రశ్నలు హోమవ చేశారు.

నలుగురైదుగురు ప్రతిపక్ష సభ్యులు ఒకేసారి మాటాడుతుండగా, వాందరిని మించి ప్రధాన మంత్రి బిగ్గరగా ప్రసంగిస్తూ దోషులైనవారెవరని కప్పిపుచ్చే ప్రయత్నం లేదని ప్రకటించారు.

సమగ్రమైన సత్యాన్ని అయగుతున్నదీ ఏ విషయాన్ని కప్పిపుచ్చటమనే దేనీ జరగబోదు అని ప్రధాని ఇందిరాగాంధీ ప్రకటించారు.

పరాకాలలాక పాన్‌ను ఎ.ఐ.సి.సి. కార్యాలయోద్యోగి పాకిస్తాన్‌కు అందజేపాడన్న ఆరోపణను పేర్కొంటూ ఎ. ఐ. సి. సి. కార్యాలయంలో ఎట్టి బ్లూప్రింటులు ఉండవని ప్రధాని వివరించారు.

ఈగూఢచారుల కేసుమగురించిఆగస్టు 17న సభలో జాను కేసిన ప్రకటనకు పశ్చిమ బెంగాల్ పోలీసు ఉన్నతాధికారి తనకు అందజేసిన "తప్పు సమాచారం" ప్రాతిపదిక అనే విషయం దేశీయాంగ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ కె. ఎల్. పాండే నేడు ప్రకటించటంతో సభలో తీవ్రమైన రభస చెలరేగింది

మొహిత్ చౌధురి, సునీల్ దాస్, మరి కొందరిపై గూఢచారి కార్యకలాపాలు సాగించారన్న కేసు దర్యాప్తును స్వీకరించి పశ్చిమ బెంగాల్ డిటెక్టివ్ శాఖకు పలుకుబడికల కొందరు కాంగ్రెస్ నాయకుల ప్రోత్సాహంవల్ల బదిలీచేశారని ఆగస్టు 17న శ్రీ మధుమాలిమాయి పేర్కొన్నారు. శ్రీ పాండే ఆరోపణను ఖండిస్తూ ఈ కేసు దర్యాప్తును పశ్చిమ బెంగాల్ డిటెక్టివ్ శాఖకు బదిలీచేయటం జరగబోదని పేర్కొన్నారు

నిజానికి ఈ కేసును స్వీకరించి నుంచి రాష్ట్రప్రభుత్వ శాఖకు ఆగస్టు 4న తేదీనే బదిలీచేయటం జరిగిందని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ద్వారా తనకు "ఇప్పుడు" తెలిసినట్లు శ్రీ పాండే నేడు సభలో ప్రకటించారు.

నళినీ సేన బెంగాల్ ప్రభుత్వాధికారులు మంత్రిత్వ వ్యవహారం తెలిపి అపోహ కల్పించారని" శ్రీ పాండే నేడు చెబుతున్న సవరణ పట్ల పై పక్షం తీవ్ర అసంతృప్తి వ్యక్తపరుస్తున్నదని శ్రీ మధుమాలిమాయి వాదించారు.

"గూఢచారి చర్యలు విద్రోహ చర్యలతో సంబంధం కలిగి ఉన్న వ్యక్తులపై కాపాడటానికి పూనుకొన్న పెద్ద పెద్దలుకుట్ర (కిందఉన్న) నళినీ సేన బెంగాల్ ప్రభుత్వం నుంచి ఈ కేసు దర్యాప్తును కేంద్రమే చేపట్టగలదని ప్రకటించాలని పోలీసు ఇవ్వాలని శ్రీ మధుమాలిమాయి కోరారు.

మంత్రికి తప్పు సమాచారం తెలిపిన అధికారి పేరు పెట్టడానికి ప్రకటించగలమని శ్రీ నందా మాటాడుతున్నంత సేపు సభ్యులు పెక్కు సార్లు అంతరాయం కల్పించారు.

ఓనమాణి

ఎర్రావపాడ్‌లో పాఠశాల పరిస్థితి

ఆర్యా,

కామారెడ్డి తాలూకాకు చెందిన ఎర్రావపాడ్ గ్రామ పాఠశాలలో 11వ తరగతివరకు విద్యాబోధన జరుగుతూంది ప్రస్తుతం ఉన్న పాఠశాల మూడు గదులు, రెండు గుడిసెలు మాత్రం కలిగి ఉన్నది రెండు సంవత్సరాల క్రిందట పూర్తి చేయవలసిన పాఠశాల భవన నిర్మాణం ఇప్పటివరకు ప్రారంభించలేదు. పరాకాలంలో గుడిసెలు గాలితో నిండి ఉటాయి వేసవి కాలంలో ఈ గుడిసెలలో దుమ్ము చేస్తూ ఉటుంది ఇటువంటి చోట మూడు వందల మంది విద్యార్థులుగల ఉన్నత పాఠశాల కొనసాగడం ఎంత దుస్సాధ్యమో మీ మీలువుగా ఊహించవచ్చును విద్యార్థులారా పాఠశాల భవనమే ప్రమాద పాఠశాల భయపడుతూ సాగుతోతో పరిశీలించి తగు భవన నిర్మాణములు ఏర్పాటు చేయి చాలని మనవి చేస్తున్నాము

ఈ గ్రామంలో మూడు సంవత్సరాల క్రితం ప్రారంభించిన వైద్యశాల భవన నిర్మాణం ఇప్పటికీ సగభాగం కూడా పూర్తి కాలేదు. తాత్కాలికముగ కొనసాగుతున్న వైద్యశాలలో రోగులకు గదులులేక వారు పెక్కు ఇబ్బందులకు గురియౌతున్నారు ప్రభుత్వాధికారులు ప్రజారోగ్య రక్షణపట్ల శ్రద్ధ వహించి వైద్యశాలనిర్మాణం త్వరలో పూర్తిచేయి చాలని కోరుతున్నాము.

అలవేటి వీరహనుమాన్ రావు

ఎ ఎల్. బి, రెడ్డి

ఎర్రావపాడ్.

* * * *

సరుకుల ధరల జాబితా ప్రదర్శన

ఆర్యా,

ఆంధ్రప్రదేశ్ సరకులధరల జాబితా ప్రదర్శన ఉత్తరువు 1966ను రాష్ట్ర ప్రభుత్వం జూలై 1వ తేదీని జారీచేసింది దీన్నిబట్టి చూస్తే, చిల్లర వర్తకులందరు అందులో తెల్పిన పదార్థాలకు ధరలను తెలుపు బోర్డులను తమ తమ పాపుల ముందు పెట్టవలసియుంది. ఈ ఉత్తర్వు రాష్ట్రమంతా ఈ యేడు జూలై 1 నుండి అమల్లోనున్నదని వారు. ఈ ఉత్తరువు ఆచరణయోగ్యంగాకనబడుట లేదు. ఇందులో 3వపద్దాలు పెర్కొన్నారు వీటిని ధరలన్నిటిని చూపిస్తూ వాయాలి. ఇంతవరకు వారు తెలిపినంత వరకు 701 అయిటములు వున్నాయి. అందరు వర్తకులు అన్నిరకాలు వాయవలసి రానిమాటనిజం. కాని మూడు వాలుగు వందలకు తక్కువ కాకుండా వాయవలసినవారు రాష్ట్రం మొత్తం మీద అయిదారు లక్షలుంటారు. 800 అయిటములు వున్నవారు అయిటము ఒకంటికి 8 నెలా మీ స్థలములో దీనిని

పంజాబ్ పునర్వ్యవస్థీకరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ సెప్టెంబర్ 7 (పి. టి. ఐ)

ప్రస్తుత పంజాబ్ రాష్ట్రాన్ని విభజించి ఈ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలను హిమాచల్ ప్రదేశ్‌కు బదిలీ చేయడానికి పంజాబీసూబా పోరాటాన్ని ఉద్దేశించిన పంజాబ్ పునర్వ్యవస్థీకరణ బిల్లును లోక్‌సభ నేడు ఆమోదించింది.

చండీఘడ్ నగరాన్ని కేంద్ర ప్రభుత్వ పాలనలోకి తీసుకొని ఈ నగరాన్ని ఉభయరాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా చేస్తూ ఉభయ రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు వ్యవహారాలు చండీఘడ్‌లోనే వుండాలని ఈ బిల్లులో పేర్కొన్నారు.

కొత్తగా ఏర్పడనున్న పంజాబీ సుబా హరియాణా రాష్ట్రాలకు కేంద్ర పాలిత ప్రాంతం చండీఘడ్‌కు పార్లమెంటు కుశాలీకృతమవ అందజేయాలని నిర్ణయించారు.

స్వయం నిర్ణయాధికారాలు గల మాతృభూమి కావాలనే సిక్కుల చిరకాల వాంఛ ఈ బిల్లు వల్ల ఈడేరదని ప్రకటించి స్వతంత్రపార్టీ అకాలీదళ్ సభ్యులు కపూర్ సింగ్ బూటాసింగ్ ధన్నాసింగ్ ప్రభృతులు వాకౌట్ చేసారు.

పంజాబ్ సుబా పాక్షికపద్ధతిపై పునర్వ్యవస్థీకరించడం ద్వారా మత దురభిమానుల వాంఛలను ప్రభుత్వం నేరవేర్చినదని ఈ చర్యవల్ల ప్రమాదకర పరిణామాలు సంభవించగలవని ఈ దురుద్దేశ పూర్వకమూ, దుర్వ్యవస్థకరమైన ఈ బిల్లును త్రిపురవదీ అమోదించవలసిందని అన్నాడీ ఎమ్ యాదవ్ (శ్రీ యు. యమ్. త్రివేది విమర్శించారు.

బ్రహ్మాండమైన వేలం అమ్మకం

మిలిటరీ ఫారమ్ క్వార్టర్స్

1966 సెప్టెంబర్ 10 ఆదివారం నుండి ప్రతిఆదివారం ఉదయం 11గంటలకు సికింద్రాబాద్; లోయినపల్లి మిలిటరీఫారమ్ వద్ద అత్యధిక సంఖ్యలో లేగదున్నలు, పెద్దదున్నలు వేలం వేయబడును. బాటలో అనేక దూడలే

మిలిటరీఫారమ్‌కు రెడిన సకుటుంబ సహాయంతో ఉపయోగాలకు పశువులు సంపాదన సమకూర్చుకోవడానికి పశువు (దున్నలు) పోషణాసమర్థులు రాంఘూకూ స్థానికులకూ ఈ వేలం మంచి అవకాశం.

వేలం సమయానికి సికింద్రాబాద్‌లోని మిలిటరీఫారమ్‌నకు హాజరై తమకవసరమైనవి విలియోగించుకోవలసినదని దీనివల్ల ఆసక్తిగల సంస్థలకూ వ్యక్తులకూ మనవి.

ఆఫీసర్ ఇన్ చార్జి
మిలిటరీ ఫారమ్, సికింద్రాబాద్
కె. ఎల్. కౌల్

(R-3867)

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు ప్రకటన

తిరువ పర్కాన్ జిల్లాల అపరేవన్ మెయింటెనెన్స్‌విభాగాలకు 8-9-1966 నుండి వేరు వర్కింగ్ మ వరంగల్ లో కాకాతీయ స్థానం హైదరాబాద్‌లో ఉండునట్లుగా ఏర్పాటు చేయనైనదని ఇందుమూలముగా తెలుపనైనది.

వరంగల్ జిల్లా
ఖమ్మం జిల్లా
కరీంనగర్ జిల్లా
ఆదిలాబాద్ జిల్లా

పై జిల్లాలు జిల్లాలలో ఎలక్ట్రిసిటీ బోర్డు జారీచేసే టెండర్లకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు, ఇతర వ్యాపార సంబంధమైన వ్యవహారాలకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు హైదరాబాద్ మెయిన్ కాంపౌండ్ (వరంగల్) సూపరింటెండింగ్ ఇంజనీర్ అపరేవన్ పేర అందవలెను

పై 4 జిల్లాల పోర్టుకు సరుకులు సరఫరా చేసిన సప్లయిదారులు ఇక ఈ ఆఫీసుకు వ్రాయవచ్చు.

ఆర్. ఎల్. కిషన్
సూపరింటెండింగ్ ఇంజనీర్
అపరేవన్ వరంగల్
హైదరాబాద్ మకాం
8-1-60, మెయిన్ కాంపౌండ్,
హైదరాబాద్-22

"ఇంగ్లీషు ఎన్నటికీ జాతీయ భాషకాబాలదు'

అనంతపురం సభలో మంత్రి పి. వి. అభిభాషణ

అనంతపురం సెప్టెంబర్ 7 (పి. టి. ఐ)

ఇంగ్లీషు భాష ఎన్నటికీ మన జాతీయ భాష కాజాలదని రాష్ట్ర వ్యాయశాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అన్నారు.

నెహ్రూ స్మారక విద్యా సంఘ తృతీయ వార్షికోత్సవాల సందర్భంలో నిన్న ఇక్కడ జరిగిన ఒక సభలో ప్రసంగిస్తూ శ్రీ పి. వి. నరసింహారావు పై విధంగా అన్నారు.

అసంతృప్తి భాషగా హిందీ దక్కాలి ఉద్యోగపడకలదని హిందీని ప్రోత్సహించడం వల్ల ప్రాంతీయ భాషల అభివృద్ధి కుంటుపడుతుందనే వాదన సర్వత్రకూడని మన రాష్ట్రంలో హిందీని ప్రవేశ పెట్టడంవల్ల ఎటువంటి నష్టం లేకపోవడం ముదావహమని శ్రీ పి. వి. అన్నారు.

హిందీ సాహిత్య వ్యాప్తి రచనా పోటీలలో విశేషంగా శ్రీ పి. వి. నరసింహారావు బహుమతి ప్రదానం చేశారు.

శాంతియుతంగా వియత్నామ్ సమస్య పరిష్కారానికి విమాన దాడుల నిలిపివేత అవసరం

భారత ఇండోనీషియా విదేశాంగ మంత్రుల సంయుక్త ప్రకటనలో పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7 (పి.టి.ఐ) (యుఎన్ఐ)

వియత్నామ్ సమస్యశాంతియుతంగా పరిష్కారం జరగాలంటే ఉత్తర వియత్నామ్‌పై అమెరికా విమాన దాడులను తక్షణం నిలిపివేయడం అవశ్యకమని భారత ఇండోనీషియా విదేశాంగ మంత్రుల సంయుక్త ప్రకటన పేర్కొంటున్నది

సంయుక్త సంప్రదాయ అసియా దేశాలకు అత్యంత ఆందోళనకరమైన విషయమని శాంతి పునరుద్ధరణలో వారి కృషి అవశ్యకమని సంయుక్త ప్రకటన పేర్కొంటున్నది

అణ్వస్త్ర పాలేతిక సాంస్కృతిక రంగాలలో కల సంబంధాలను మరింత పటిష్టం చేసుకోవాలనే తమ అభీష్టమని భారత, ఇండోనీషియాలు ప్రకటించాయి.

ఇండోనీషియా విదేశాంగ మంత్రి డాక్టర్ మాలిక్ భారత పర్యటన ముగిసిన సందర్భంలో ఇరుదేశాలు పై విధంగా తమఅభిప్రాయాన్ని తెలుపుతూ ఇరుదేశాలూ సంయుక్తంగా ప్రకటించాయి.

భారత వాయుకలలో తమ చర్యలు అత్యంత సమ్యాద్యావపూర్వక వాతావరణంలో కొనసాగాయని ఉభయులకు ఆసక్తికల వివిధాంశాలు అతర్వలలో ప్రస్తావనకు వచ్చాయని మాలిక్ ప్రకటనలో పేర్కొన్నారు.

భారతపాకిస్తాన్‌ల మధ్య ఆపరిష్కృతంగా ఉన్న సమస్యలను శాంతియుత తద్వారా చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చని మాలిక్ తమ అభిప్రాయం ప్రకటించారు. దానికి తాష్కెంట్ ప్రకటన ద్వారా ప్రాతిపదిక లభించిందని కూడా ఆయన పేర్కొన్నారు.

ఒక దేశఅంతరంగిక వ్యవహారాలలో ఇతరులు జోక్యంలేకుండా కొనసాగడమూ, విద్యాపరమైన చర్యలు రెచ్చగొట్టడానికి యత్నించడమూ అంతర్జాతీయ వివాదాలను బలప్రయోగం ద్వారా పరిష్కరించుకోవడానికి యత్నించడమూ కోరదగినదని ఇరు దేశాల విదేశాంగ మంత్రులు ప్రకటనలో పేర్కొన్నారు బల ప్రయోగానికి సంసిద్ధపడడం ద్వారా దేశరక్షణలకు దిగడంవల్ల కూడా వారు విచారం ప్రకటించారు.

భారత ఇండోనీషియాల మధ్య సాంస్కృతికంగానూ చారిత్రకంగాను ఎన్నో హిత సంబంధాలు ఉన్నాయనీ, వాటిని మరింత బలపరుచుకోవాలనీ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ విషయంపై చర్చలు జరపాలని కోరుతూ పాకిస్థాన్ ఇండోనీషియా నుండి త్వరలో ఉన్నతస్థాయి రాజకీయ నిపుణుల బృందం ఇండియా వస్తుంది.

జోహాన్స్‌బర్గ్‌లో భారతీయ వర్తకునిపై ప్రభుత్వ దౌర్జన్య

జోహాన్స్‌బర్గ్, సెప్టెంబర్ 7 రాయిటర్

జోహాన్స్‌బర్గ్ సమీపంలో శ్వేతజాతి ప్రజలు నివసించే ఒక ప్రాంతంలో, 75 సంవత్సరాల వరకు వృద్ధుడైన ఒక భారతీయుడు షాప్ యజమానిని, అతని భార్యను 36 సంవత్సరాలు వయస్సు గల వారి కొడుకును నిన్నటిరోజున పావుముండి వెళ్ళగొట్టారు. వారు నివసించే గృహంముండికూడా వచ్చివేశారు.

పిందటివారం మంత్రిత్వశాఖ కోర్టు ద్వారా పొందిన ఉత్తర్వు ఫలితంగా వారిని అక్కడనుండి ఖాళీ చేయించారు.

టబ్బాన్ టౌన్‌షిప్‌లో, 37 సంవత్సరాల నుండి, లైసెన్సుగాంధి పావును నిర్వహిస్తున్నట్లు హావిస్ శాంతి నిలేకరులకు చెప్పారు.

"ఈ చర్య ఫలితంగా వాడిళ్ళరింగం నుండి తప్పనిసరిగా విరమించవలసి వచ్చింది మరొక కొత్త ఉద్యోగమును ఎంపాదించినప్పటికీ ఈ వృద్ధాప్యదశలో వ్యాపారం తిరిగి ప్రారంభించలేనని" అతడు అన్నాడు.

ఆవుల గోపాల కృష్ణమూర్తి అస్తమయం

తెనాలి సెప్టెంబర్ 7

ప్రసిద్ధ మానవతావాది వక్త రచయిత శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తిగారు ఈ నెల 6వ తేదీ రాత్రి 11-45 గంటలకు గుండెపోటుతో అస్తమించారు. ఆయన భార్య, కుమారుడు సమీపం దగ్గరే వున్నారు. గత రెండు మాసాలలో రెండు పర్యాయాలు గుండెపోటు రాగా పూర్తి విశ్రాంతి తీసుకుంటూ కులాసాగా తిరుగుతూనే గత రాత్రి మరణించారు

జీవిత విశేషాలు

శ్రీ గోపాలకృష్ణమూర్తిగారు గుంటూరు జిల్లా తెనాలి తాలూకా మూల్పూరు గ్రామంలో 1918 లో జన్మించారు పైమ్కూలు విద్యాభ్యాసం కూచిపూడిలో ముగిసాకనొని, గుంటూరు ఏ. సి. కళాశాలలోపట్టభద్రులయ్యారు లయోలాలో ఎం. ఎ. ఎల్. ఎల్. బి పాసై, తెనాలిలో అడ్వొకేట్‌గా పని చేస్తున్నారు ఎం. ఎన్. రాయలతో పనిచేయవలసిన రాడికల్ హ్యూమనిస్ట్ కూడా పనిచేసినదైనాడు. లోకాన్లు రాడికల్ డెమొక్రాటిక్ పార్టీ కార్యదర్శిగా వున్నారు

తెనాలి మునిసిపల్ చైర్మన్‌గా కొంత కాలం పాటు పని చేశారు కవిత్వం నాటకాలు క్రీడారంగం ఆయనకు ప్రత్యేకాసక్తి. మంచి వక్త పార్టీ రహిత ప్రజాస్వామ్యం వాస్తవోద్యమం. స్వరాజ్య పోరాటాన్యం. మొదలగువాటితో సన్నిహిత సంబంధం కలిగి ఉండేవి 1964 లో అమెరికా పర్యటనకు పోయారు. తూర్పుజర్మనీని పర్యటించారు కూడా అమెరికా పర్యటన అనే పుస్తకాన్ని యిటీవలే ప్రచురించారు. రాడికల్ పక్షపాత రాడికల్ హ్యూమనిస్ట్ మొదలగు పత్రికలకు సంపాదకుడుగా పని చేసారు. భారత రేషనలిస్ట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు.

వాణిజ్య సమాచారం

బొంబాయి స్టాక్ మార్కెట్

పెక్కు కంపెనీల షేర్ల ధర తగ్గుదల

బొంబాయి సెప్టెంబరు 7

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజీలో పెక్కు కంపెనీల షేర్లు ధరలు నేడు మరింతతగ్గాయి. కొద్దిపటి ముగింపుధరల స్థాయిలో ప్రారంభమైన ధరలు క్రమ క్రమంగా క్షీణించడం మొదలై చివరకు అదే స్థాయిలో ముగిసాయి.

సీల్స్‌లో కూడా అర్డినరీ ప్రారంభ ధరలు 142-00కి పెరిగి చివరకు 141-25 వద్ద ముగిసింది ఇండియన్ అలాయ్స్ వాటాలధర 27-50వద్ద మార్పు లేకుండా ముగిసింది.

సెక్రటేరియల్స్‌లో సిమెంటు మిల్స్ వాటాలధర ప్రారంభధరలో 626-00కి పెరిగి చివరకు 2-30 తగ్గు దలతో 621-50 వద్ద ముగిసింది కోహినూర్ 4-50 తగ్గి 208-00 వద్ద సాండర్స్ 8-50 తగ్గి 355-50 వద్ద స్పిన్నింగ్ 2-50 తగ్గి 154-00 వద్ద ముగిసాయి.

బొంబాయి డయింగ్ 43-50కి తగ్గగా కామామిల్స్ 3-00 తగ్గి 80-00 వద్ద ముగిసింది

మిశ్రమలోహాలలో కూడా ఇండస్ట్రియల్ వాటాలధరలు ప్రారంభధరలలో 210-00కి పెరిగినా చివరకు స్వల్పతగ్గుదలతో 208-75వద్ద ముగిసింది కేసరల్ రేయాన్స్ 2-50 తగ్గి 398-00 ముగియగా అసోసియేటెడ్ సిమెంట్స్ 153-50కి తగ్గింది. వోల్టాస్ 1-50 పెరిగి 194-50 వద్ద ముగిసింది హిందుస్థాన్ మోటార్స్ 16-00వద్ద ప్రీమియర్ ఆటో 71-50వద్ద గ్వాలియర్ రేయాన్స్ 26-70వద్ద మార్పులేకుండా ముగిసాయి. ఇండియన్ కెమికల్ 186-00కి కామాకెమికల్ 20-20కి సిండియాస్టీమ్ 18-48కి, ప్రీమియర్ కన్స్ట్రక్షన్ 207-00కి, బొంబాయి బర్మా 58-40కి తగ్గాయి.

(ముగింపు ధరలు) సెప్టెంబర్ 7

స్టీల్స్:-కామా అర్డినరీ 141-25; ఇండియన్ ఐరన్స్ 27-50

కెమికల్స్:- బొంబాయి డయింగ్ 48-50; సెంట్రల్ ఇండియా 44-50; సిందరి 621-50; ఇండియా యునైటెడ్ అర్డినరి 3-92; ఇండియా యునైటెడ్ డిఫర్డ్ 0-62; కోహినూర్ 208-00; సాండర్స్ 355-50 స్పిన్నింగ్ 154 00.

మిశ్రమలోహాలు:- అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీ 156-50; దేవాపూర్ సుగర్ 174-00. బొంబాయి బర్మా పాడది 58-50, బొంబాయి పెట్రోల్ 1-20; ఇండియన్ కాపర్ 2-90; కేసరల్ రేయాన్స్ 398-00; హిందుస్థాన్ మోటార్స్ 16-00 ప్రీమియర్ ఆటో 71-50 ప్రీమియర్ కన్స్ట్రక్షన్ 207-00. సిండియా 18-48 కామా కెమికల్ 20-20 కామాలో మోటార్స్ 208-75. వోల్టాస్ 194-50. ముకుంద్ ఐరన్ 18-75 ఖటావ్స్ 147-50 కామామిల్స్ 80-00 ఎరిస్సా సిమెంట్ 11-16. శివరాజ్‌పూర్ 15-00 కామాఆయిల్స్ 47-75 వాల్‌చందీనగర్ 186-50, విమ్‌కో 207-50

నగర స్టాక్ మార్కెట్

హైదరాబాద్, సెప్టెంబర్ 7

గోకులాష్టమి పండుగ సందర్భంగా నేడు హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజి మూసివుంది.

వెర్వోర్డ్ విధానాలు మారబోవు

దక్షిణాఫ్రికా అధికార పక్షం ప్రకటన: ప్రధాని హత్యకు కుట్ర జరగలేదని వెల్లడి

కేప్‌టౌన్, సెప్టెంబర్ 7

కేప్‌టౌన్‌కు గురిఅయి మరణించిన ప్రధాని వెర్వోర్డ్ రూపొందించిన జాతి విచక్షణా విధానాలకు సవరణలు చేసి అనే స్థితి ఏర్పడ్డ దక్షిణాఫ్రికా పార్లమెంటు సభ్యులు ఆందోళనకు గురయ్యారు. ఇటీవలి చివర ఆయన పార్లమెంటు సభ్యులు సమావేశ పరచిన సమావేశంలో ఒక యూదుడు ప్రధాని హత్య ఉదంతం గురించి అడిగినప్పుడు తరచుగా వెర్వోర్డ్ టుండేవాడట నిందితునికి 8 భాషలు వచ్చు.

ప్రిటోరియాలో శనివారంనాడు వెర్వోర్డ్ పౌరక దేహానికి అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి

వెర్వోర్డ్‌ను కత్తితో పొడిచి చంపిన పార్లమెంట్ మెంబర్ తోలికి ఆతరువాత ఆయన రూపు ప్రవేశపెట్టి నట్టు అనుమానించబడుతోంది హంతకుడు వలసీ పోలిసువర్గాలవారు పట్టుపడినారు

ఈ సంఘటన సందర్భంగా మరింత అరెసులేమి జరిగేవనాశంకలేదని వారు పేర్కొన్నారు.

పోలీసు అధికారులు నిన్నటిను చిన్నటిరాతి ద్వారా నిర్వికారంగా నిందితుని ప్రశ్నిస్తూనే ఉన్నారు. అతడా చర్యకు పూనుకోవటానికి గల కారణం మాత్రం వెల్లడించేందుకు నిరాకరించాడు

దక్షిణాఫ్రికాలోని వివిధ జాతీయుల జీవితపద్ధతులను గురించి అనుమానించడం నిరాధారం అందోళన చెందకుండవలసిందని ప్రధాని వెర్వోర్డ్ అన్నారు.

ఇటువంటి ఘటనలు ఇకపై జరగకుండా ఉండేందుకు పార్లమెంటులో ఇటువంటి ఘటనలు జరగకుండా ఉండేందుకు ఏర్పాటు చేయవలసి వుంటుందని ఆయన అన్నారు.

ప్రధాని వెర్వోర్డ్ పార్లమెంటు సభ్యులు ఇచ్చిన విందులో పాల్గొనడానికి ఆయన ఆదివారం ఉదయం కేప్‌టౌన్ నుండి ప్రిటోరియా వెళ్ళారు.

ఉపాధ్యాయుల స్థితిగతులపై లోక్‌సభలో మంత్రి సమాధానాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7 పిటిఐ

ఉపాధ్యాయుల స్థితిగతులను మెరుగుపరచడానికి అవసరమైన నిధులను సమకూర్చి, రాష్ట్రాలను ఒప్పించాలని కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎమ్ సి. చాగ్లా నేడు లోక్‌సభలో అన్నారు.

విద్యాశిక్షణ పథకాలపై లోక్‌సభలో అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తున్నప్పుడు దేశంలో 20 లక్షల మంది ఉపాధ్యాయులు ఉన్నారనీ వారి జీతాలలో కనీసం 10శాతం కాలం పెంచినప్పటికీ ఎంతో పెద్ద మొత్తాలు అవసరమవుతాయని ఆయన అన్నారు.

పెండరు నోటీసు

గవర్నమెంటు డిస్టిలరీస్ కొరకు 1966-67 ఆర్థిక సంవత్సరమునకు ఈ దిగువ సదహరించబడిన వస్తువు చేయుటకు ఒక కవరులో పిలువబడిన పెండరును 15-9-1966 మూడు గంటలవరకు తీసుకొనబడును. అప్పటి వరకు వచ్చిన పెండరులను పెండరుదారుల సమక్షమున అదేరోజు 4 గంటలకు తెరువబడును.

పెండరు అయిటమునకు దానిపిట సదహరించబడిన ధరావతును హైదరాబాదు స్టేటు బ్యాంకులో చెల్లి పెండరులో పెండరుమొత్తపరువవలయును ధరావతును

(i) T. Deposits & Advances (ii) Deposits not bearing interest deposits of commercial undertakings (Government Distilliers, Narayanguda) అను హెడ్డు అకౌంటుక్రింద చెల్లించవలయును. రసీదులు చెల్లించని పెండరులు చెల్లనేరవు

అయిటము :-

గవర్నమెంటు డిస్టిలరీస్ నారాయణగూడనుండి లోగుబాడి దెను తీసివేసి వేలుటకు ధరావతు చెల్లించవలసిన మొత్తము రూ 500/- అతడాల అక్షరాల రూపాయలు నిబంధన వివరములు మరియు విషయములు గవర్నమెంటు డిస్టిలరీస్ హైదరాబాదు జనరల్ మేనేజరుగారి కార్యాలయమునుండి పనిచేయు వేళలందు తెలిసికొనవచ్చును.

తక్కువ పెండరు లేక మరియు ఏ పెండరునాని ఒప్పుకొనవలయునను కాళ్యత కాని పదరు పెండరును అంగీకరించనందుకు కారణములను కాని తెలుపవలసినదిగా జనరల్ మేనేజరు పై నుండవేరదు.

ఖాజ అహమ్మద్, బి. యస్సి.
జనరల్ మేనేజరు గవర్నమెంటు డిస్టిలరీస్.
నారాయణగూడ, హైదరాబాదు.

40 వేల యేళ్ళనాటి మానవ నివాసం

ప్రాగ్, సెప్టెంబర్ 7

అంతర్జాతీయ పురాతత్వ విజ్ఞాన మహాసభ గత వేల చెకోస్లావాకియాలో జరిగింది విదేశీ ప్రతినిధులు పురాతత్వ ప్రాముఖ్యంగల ప్రాంతాలకు వెళ్ళి చూపారు విచిత్రమైన అవశేషాలలో మన్నపురాతో ఏర్పడిన మొరావియన్ కార్స్ గుహాల లోగల కుళ్ళు సొరంగాన్ని కూడా వారు సందర్శించారు.

కుళ్ళు సొరంగం 134 మీటర్లు పొడవూ, 16 మీటర్లు వెడల్పూ 8 మీటర్లు ఎత్తూవుంది ఇది పూర్తిగా పుంజాకారపట్టు ఏర్పడిన సొరంగం. ఈ సొరంగంలోకి చాలా ప్రదేశాలకూ సూర్యకిరణాలు చొచ్చుకుపోగలవు కాబట్టి అది ఎలుగుబంట్లకేగాక, మానవులకు కూడా నివాసయోగ్యమైంది.

అటవల ఇక్కడ 40 వేల ఏళ్ళ నాటి మనిషి దవడఎముక ఒకటిలభించింది. చెకోస్లావాక్ పురాతత్వవేత్తల సొరంగంలోని మట్టిపొరలను తవ్వి చూడగా ప్రాచీన మానవులూ జంతువులూయిందులో నివసించినట్టు ఆధారాలు లభించాయి.

ద్వితీయ ప్రపంచ యుద్ధకాలంలో వాటిలుయీ సొరంగంలోనే రాకెట్ విడిభాగాలను ఉత్పత్తిచేసే కార్యాలయం కూడా ఏర్పాటు చేసారు.

రొడీషియా సమస్యను త్వరగా పరిష్కరించకపోతే కామన్వెల్త్‌నుంచి నిష్క్రమణ

ప్రధానుల సమావేశంలో పలువురి హెచ్చరిక

లండన్, సెప్టెంబర్ 7 (రాయిటర్)

రొడీషియా సమస్యపట్ల బ్రిటన్ అనుసరించిన విధానం నేడు కామన్వెల్త్ ప్రధానుల సభలో అత్యంతనిశితమైన విమర్శలకు గురిఅయినది.

ప్రధానిహ్యాన్ నిన్నటిరోజున ప్రసంగాన్ని నేటి సమావేశంలో పలువురు ఆఫ్రికన్ వాయకులు తీవ్రంగా ఖండించారు.

జాంబియా విదేశాంగ మంత్రి సైమన్ కాపీ వెస్టా బ్రిటిష్ విధానాలను ఖండిస్తూ, ఈ రొడీషియా శ్వేతజాతి ప్రభుత్వంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అల్పసంఖ్యాకవర్గ శ్వేతజాతి ప్రభుత్వాన్ని త్వరలో తొలగించనిపక్షంలో తాము కామన్వెల్త్ నుంచి నిష్క్రమించగలమని ఆయన హెచ్చరిక చేశారు.

నైరాబియోన్ ప్రధానిఅల్బర్ట్ మాథాయ్ కూడా అదే విధంగా హెచ్చరికచేశారు

రొడీషియా పై కఠిన చర్యలు తీసుకోవాలనే కోరేవర్గం వారందరికీ వెర్వోర్డ్ దుర్మరణం వల్ల కూడా మరింతబలం చేకూరినట్లు పరిశీలకులుభావిస్తున్నారు.

రొడీషియా పై అంతర్జాతీయ విషయంలో సమాధానం చెప్పడానికి దక్షిణ ఆఫ్రికా నిరాకరణ ఇఖాన్ స్మిత్ ప్రభుత్వానికి చాలా కోపాన్నిచ్చింది.

రొడీషియా సమస్యపత్వర పరిష్కారానికి ప్రధాని విల్సన్ సరియైన ప్రతిపాదనలను పేర్కొనకపోవడం పట్ల ఆసియా, ఆఫ్రికా వాయకులకు తీవ్ర నిరుత్సాహం కలిగింది

ఈ విషయాకు సహాయం చేయడానికి కామన్వెల్త్ సమావేశ కార్యక్రమాన్ని మార్చించడం ద్వారా ప్రధాన సమస్య అయిన రొడీషియాను ప్రధాని విల్సన్ మరుగుపరుస్తున్నారని వారు భావిస్తున్నారు.

బషీర్‌బాగ్ చౌరస్తా వద్ద ప్రయాణీకులు, టాక్సీ డ్రైవర్ల మధ్య కొట్లాట

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 7

బషీర్ బాగ్ చౌరస్తావద్ద ఈ మధ్యాహ్నం కొంతమంది ప్రయాణీకులు టాక్సీడ్రైవర్ల మధ్య సుమారు 15 నిమిషాల పాటు బాహాబాహీ కొట్లాట జరిగింది పోలీసులువచ్చి ఉభయులను తీసుకొని వెళ్ళేవరకు ఈకొట్లాట కొనసాగింది

ప్రయాణీకులు ఒక సమగ్ర సమస్యకు కారణమైనదని టాక్సీడ్రైవర్లను కోరారు. టాక్సీ డ్రైవరు తెప్పించిన రేటు ప్రకారం కిరాయి యివ్వడానికి ప్రయాణీకులు నిరాకరించడంతో వారుభయులు ఒకరికొకరు తీవ్రంగా వాదులాడుకొన్నారని ఈ వాగ్వివాదం కొట్లాటగా పరిణమించినట్టు తరంగుటన చూచినవారివల్ల తెలియవచ్చింది.

'ఫలితం విషయంలో అన్ని తలనొప్పి బిళ్లలూ ఒకటే' అని వీరనుకొంటుంటే



వాడి చూడండి!

స్క్విబ్ తయారీ

అవెదన్®

అద్భుతమగు 'ఎవెప్'తో కూడిన బిళ్లలు!
శీఘ్రమైన, నిరపాయమైన,
నిశ్చయమైన బాధా నివారణకు!



'ఎవెప్'తో కూడిన అవెదన్ నిమిషాలలో పనిచేయును....విశ్రాంతి గంటలకొలది వుంచును!

తల నొప్పి, పంటి పోటు, వడి నొప్పి, కండరముల నొప్పి, కాంప, ఫ్లూ, జ్వరం కారణంగా కండు రోజులలో వాడుటకు మరియు యితర మామూలు అవస్థలకు-అవెదన్!

squibb® SQUIBB® స్క్విబ్ తయారీదారులు కెమికల్స్
® ఇ.ఆర్. స్క్విబ్ & సన్స్ ఇన్‌కార్పొరేటెడ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కులు
నిమ్నాంకితీ లైసెన్సుదారులకు ఉపయోగదారులు కరంచంద్ ప్రేమచంద్ ప్రయివేట్ లిమిటెడ్.



మీ ప్రియతమ

BENSON2/NGB-102 A TEL

"కొత్త పెండ్లికుమార్తెను కనుక నా తల్లిదండ్రులకు వ్రాస్తున్న ఈ ఉత్తరంలో నేను వివరించవలసిన విషయాలెన్నో వున్నాయి. నేను పెట్టిన ఇంటినిగురించి, నా యీ కొత్త ప్రపంచంగురించి, అంతేకాక, నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంక్‌లో మేము కొత్తగా ప్రారంభించిన సేవింగ్స్ బ్యాంక్ ఖాతాగురించి వ్రాయాలి. నిజంగా ఆ బ్యాంకువారు అంత స్నేహపాత్రులు, కమ్మకస్తులు. నావలె కొత్తగా పెళ్లి చేసుకున్న వారందరూ సహా ఆ బ్యాంకులో ఖాతాలు పెట్టాలని నా అభిప్రాయం.

మీరూ, నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంకు వంటి స్నేహితులుకూడా
నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంక్ లిమిటెడ్
యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఒక కార్పొరేట్ చేయబడినది ● సభ్యుల బాధ్యత పరిమితం
అసోసియేటెడ్ బ్యాంక్స్ ● లాయిడ్స్ బ్యాంక్ లిమిటెడ్ నేషనల్ ప్రావిన్షియల్ బ్యాంక్ లిమిటెడ్

హైదరాబాద్ బ్రాంచి అమీర్ రోడ్

రైల్వే ఆస్తుల రక్షణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7 (యు ఎన్ ఐ) రైల్వే ఆస్తుల (అక్రమ స్వాధీనం) బిల్లును లోక్‌సభ ఆమోదించింది. రైల్వే ఆస్తులను దొంగిలించిన కేసులలో దర్యాప్తు పరిశోధనలు జరిపే అధికారాలను ఈ బిల్లు రైల్వే రక్షక దళానికి దత్తం చేస్తుంది. ఈ బిల్లును రాజ్యసభ ఇదివరకే ఆమోదించింది.

అంజలి
అవధులే లేవోయ్ నిందరాబాద్
ఫోన్ నెం. 74815
ప్రతిరోజు ఉ॥ 10-30కు
ఆరాధన రామన్న
కారణం: కాకారావు, రాజబాల
రాజశ్రీ, ఎల్. విజయలక్ష్మి
టికెట్లు: 50 పైసలు రు. 1, 1-40 1-80
తదుపరి చిత్రం: అనగా అనగా ఒకరాజు

నేడే చూడండి!

కృష్ణ - హైదరాబాద్‌లో
3 ఆటలు: 6-15. 9-30

జన నమ్మకం తగ్గించడానికై, ప్రేక్షకులకు సౌలభ్యంగా ఉండడానికై శుక్రవారం నుండి ఆదివారం వరకూ ప్రతిరోజూ 4 ఆటలను ఏర్పాటు చేశాము.

అశోక్
ఆఖరు రోజు
బసంత్



ప్రతి దినము 6 ఆటలు
ప్రేక్షకులకు గమనిక:
ఈ చిత్రం మల్కీ నగరంలో ప్రదర్శింప బడదు.

వాల్డాయ్, డోంజ్‌లకు ఐదేసి సంవత్సరాల కఠిన శిక్ష

మద్రాసు, సెప్టెంబరు 7 (పిటిఐ)

అమెరికా దేశస్థుడు డేగాలీ వాల్డాయ్‌కు ప్రెంచి దేశస్థుడు జీన్ కాడ్ డోంజ్‌కు కేడు ఇక్కడ సెషన్స్ జడ్జి శ్రీ ఎస్. గణేశన్ చెరి ఐదు సంవత్సరాల కఠిన శిక్ష విధించారు.

దొంగ పేరు పెట్టుకుని కపట వ్యవహారాలు సాగించడం మోసం చేయడం ప్రయాణానుమతి పత్రాలను ఫోర్జరీ చేయడం మొదలైన నేరాలకు గాను విదేశీయుల చట్టం నిబంధనల క్రింద ఇండియన్ పీనల్ కోడ్ రక్షణనిబంధనల క్రింద ఈ యిద్దరు విదేశీయులపైన అభియోగాలు చేశారు.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం వాల్డాయ్, డోంజ్ 1965 డిసెంబరు 31న మద్రాసుకు వచ్చారు. ఫోర్టుకి దేవిన బీచ్ పోర్టులో విడిదిగల మద్రాసు కాలిగారు భారీ ఫిలిప్స్ అని ఒకడు స్టీవెన్ శామ్‌సలాంత అని మరొకడు దొంగ పేర్లు పెట్టుకున్నారు ముద్రాయిలపై అభియోగాలు తీవ్రమైనవి గనుక ముద్రాయిల దుష్కార్యాలు దేశ భద్రతకు ప్రమాదకరమైనవి గనుక వారిపట్ల ఔదార్యం వెఖరి చూపడం అనర్థభవనని న్యాయమూర్తి పేర్కొన్నారు.

కాము దేవిన దుండగాల తీవ్రదుష్పరిణామాలు తెలిసి. ముద్దాయిలు కాము నిర్మోమలమని వాదించలేరని న్యాయమూర్తి అన్నారు. శక్తివంతమైన మన పొరుగు దేశాలు ప్రతిరోజూ ఈ దేశాన్ని ఏవో కవ్వింపు చర్యల ద్వారా దెబ్బతీస్తున్నాయి. ఈ దేశం మహా ప్రమాదంలో ఉన్నది అని న్యాయమూర్తి పేర్కొన్నారు.

ముద్దాయిల సాహసాలు ఇతరులను కూడా ప్రోత్సహించేవిగా ఉన్నవని, మొగ్గగా ఉన్నప్పుడే ఇట్టి చర్యలను తుదిముట్టించకపోతే భవిష్యత్తులో ఎంతో విపత్తు సంభవించగలవని. ప్రమాదం ఇని పెట్టగలవని న్యాయమూర్తి అన్నారు.

ప్రజా ప్రాతినిధ్యం సవరణ బిల్లుపై రాజ్యసభలో అసంపూర్ణచర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7 (పిటిఐ)

ఎన్నికల కమిషన్ నిర్ణయాలను అమలు చేయ నుద్దేశించిన ప్రజా ప్రాతినిధ్యం సవరణ బిల్లు 1966పై రాజ్యసభలో అసంపూర్ణంగా చర్చ జరిగింది.

న్యాయశాఖ మంత్రి శ్రీ జి ఎస్. పాఠక్ ఈ బిల్లును ప్రవేశ పెడుతూ ఎన్నికల పిటిషన్లను త్వరగా పరిష్కరించడానికి వీలుగా ఎన్నికల ట్రిబ్యునళ్ళను రద్దు చేయడం పిటిషన్లపై హైకోర్టులే విచారణ జరపడం ఈ బిల్లులోని ముఖ్యాంశ ప్రధానాంశాలని చెప్పారు. ఈ బిల్లును జాయింట్ కమిటీకి పంపాలని ఆయన సూచించారు.

కాంగ్రెస్ సభ్యులు ప్రతిపక్ష సభ్యులు కూడా కొన్ని ముఖ్యమైన మార్పులను సూచించారు. పిటిషన్ సెలక్ట్ కమిటీ దశలోనే పరిశీలించాలని కోరారు.

పార్లమెంటరీ వ్యవస్థను నిష్పక్షపాతంగా హింసాచర్యలకు పూనుకొన్న సభ్యులను గానీ, ఒకే సంవత్సరంలో మూడుసార్లు సస్పెండయిన వారిని గానీ. అధ్యక్షుని ఆదేశాలను ఉల్లంఘించడమే అలవాటుగా గల వారిని గానీ సభ్యులుగా ఉండకూడదని అనర్హులని ఎన్నికల కమిషన్ నిర్ణయించడానికి అవకాశం కల్పించాలని ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ఎ.డి. మణి సూచించారు.

కాశ్మీర్‌లో జాతి వ్యతిరేక చర్యల నివారణకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7 యు ఎన్ ఐ

కశ్మీరు రాష్ట్రంగా ప్రకటించిన దేశ పటాన్ని కాశ్మీర్‌లో బహిరంగంగా విక్రయిస్తున్న వివయాన్ని యస్ యస్ పి సభ్యుడు రాజ్‌నారాయణ్ ప్రభుత్వం దృష్టికి తెచ్చారు.

జమ్మూకాశ్మీర్ ప్రాంతాన్ని మన దేశంలో అంతర్భాగంగా ఈ పటములో చూపలేదని, భారత దేశం పాకిస్తాన్ చైనాలు కాశ్మీర్ రాష్ట్రం సరిహద్దులలో ఉన్నట్టు ఈ పటములోచిత్రించారని శ్రీ రాజ్‌నారాయణ్ వివరించారు.

ఇటువంటి జాతీయ వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించడానికి చర్యలు గైకొనాలని ఈ విషయంలో కాశ్మీరు ప్రభుత్వాన్ని మందలించాలని శ్రీ రాజ్‌నారాయణ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు

విదేశ వలంటీర్ల రావింపుపట్ల లోక్‌సభలో విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7 (పి.టి.ఐ)

వివిధ కార్యక్రమాల క్రింద ఇతర దేశాలనుండి స్వచ్ఛంద కార్యకర్తలను రావి చుకోవడం వాంఛనీయమా అని అనుకు అవసరం ఉన్నదా అని ప్లానింగ్ మంత్రి శ్రీ అశోక్ మెహతా లోక్‌సభలో పలువురు సభ్యులు నిన్న ప్రశ్నించారు.

"కీలకమైన మన ఆర్థిక వ్యవస్థలోకి దేశ భద్రతా వ్యవస్థలోకి భారీ అక్రమ ప్రవేశానికి ఎందుకు అనుమతినిస్తున్నారని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కోవిమ్ అయ్యా ప్రశ్నించారు.

విదేశాలనుండి వచ్చే స్వచ్ఛంద కార్యకర్తలకు రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించిన కార్యక్రమాన్ని అప్పగించడం జరుగుతున్నదని, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశం ప్రకారం వారి అజమాయిషీలోనే ఆ కార్యక్రమ నిర్వహణ జరుగుతున్నదని శ్రీ అశోక్ మెహతా సమర్థించారు.

ఎనిమిది దేశాలకు చెందిన వాలంటీరు ఇండియాలో ఉన్నారనీ, అయితే అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ భారత్ వ్యతిరేక కార్యకలాపాలు జరుపుతున్నదనే మాటను నిరాకరించారని అయన ఖండించారు.



ఆకాశవాణి — శుక్రవారం 9-9-1966

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

ఉ॥ 6-00 వందేమాతరం, కార్యక్రమ వివరణ 6-10 భక్తి రంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 మాతృభాషలో 6-50 విజయవాడ వరకే 7-00 తెలుగులో వార్తలు 7-15 గాంధీ మార్గము (విజయవాడ మండి రికార్డు) 7-45 విరామ సంగీతం 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 పి. హెచ్, భీమశంకరరావు. ఖయాల్ 9-00 వార్తావరణ మూసివ ప్రసార సమాప్తి.

మ॥ 11-45 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ మండి రికార్డు) 12-05 ప్రసార సమాప్తి.

12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ మండి రికార్డు) 1-00 పనిచేయవాడి (విజయవాడ మండి రికార్డు) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రపథ పి 1-50 తెలుగులో వార్తలు 2-00 వార్తావరణ మూసివ, 2-10 ఉర్దూలో వార్తలు 2-20 ప్రాదేశిక సంగీతం 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 సంగీత ప్రసారములు 5-35 లలిత సంగీతం; రవీంద్ర గేయాలు 5-50 విద్యావసరం 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు ఉర్దూ (హైదరాబాద్, కడపలు మాత్రమే) 6-15 జాతీయ వార్తలు 6-25 ముఖ్యప్రకటనలు. విరామ సంగీతం 6-30 గ్రామస్థులకోసం యోగాసనాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష 7-30 రూపకం 7-45 కె. అవంత రామారావు పరొమెలిన్ 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 10-15 పి. హెచ్. భీమశంకరరావు ఖయాల్ 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 హిందీలో వార్తలు 10-40 వార్తావరణ మూసివ అవగాహనమ, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

కడప

363.3 మీ (900 కిలోహెర్జ్)

సా॥ 5-30 నుండి రా॥ 10-40 వరకు శనివారములు మాత్రము

సా॥ 6-30 నుండి రా॥ 11-10 వరకు

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోహెర్జ్)

సా॥ 5-30 నుండి రా॥ 10-40 వరకు

89.42 మీ (3355 కిలోహెర్జ్) (హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-00 హైదరాబాద్ ఎ వరకె 7-45 ప్రసార సమాప్తి.

62.50 మీ (4800 కిలోహెర్జ్)

8-00 హైదరాబాద్ ఎ వరకె 8-30 పాటాల పాపిత్రి దేవి 9-00 వార్తావరణ మూసివ, ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోహెర్జ్) (హైదరాబాద్ మాత్రమే)

మ॥ 11-45 హైదరాబాద్ ఎ వరకె 12-05 ప్రసార సమాప్తి 12-30 హైదరాబాద్ ఎ వరకె 2-10 గానమధుర 2-20 హైదరాబాద్ ఎ వరకె 2-30 ప్రసార సమాప్తి.

62.50 మీ (4800 కిలోహెర్జ్)

సా॥ 6-30 హైదరాబాద్ ఎ వరకె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వరకె 7-20 విరామ సంగీతం (ఢిల్లీ మండి రికార్డు) 9-30 హైదరాబాద్ ఎ వరకె 10-15 పాటాల పాపిత్రి దేవి 10-30 హైదరాబాద్ ఎ వరకె 10-40 వార్తావరణ మూసివ, అవగాహనమ, ప్రసార సమాప్తి.

విజయవాడ

384.1 మీ (840 కిలోహెర్జ్)

ఉ॥ 6-00 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు 6-10 భక్తి రంజని, (హైదరాబాద్ మండి రికార్డు) 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 మాతృభాషలో 6-50 బళారు ధరలు 7-00 తెలుగులో వార్తలు 7-15 గాంధీ మార్గము 7-40 ఆర్. మిశ్రారావు: వీణ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హైదరాబాదు వరకె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11.46 మాధ్యమిక పాఠశాలకు 12-05 గానమధుర 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 పనిచేయవాడి 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వార్తావరణ మూసివ. ప్రసార సమాప్తి.

సా॥ 5-30 సంగీత ప్రసారములు 5-35 లలిత సంగీతం, విద్యావసరము (హైదరాబాద్ మండి రికార్డు) 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 వాద్యబృందం 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ముఖ్య ప్రకటనలు. విరామ సంగీతం 6-30 పంట పేరులు. 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష 7-30 హైదరాబాద్ వరకె 7-45 సంగీత రసధార హైదరాబాదు నుండి రికార్డు 9-00 ఆంగ్లములో వార్తలు 9-20 విరామ సంగీతం 10-15 ఆర్. మిశ్రారావు: వీణ 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 అవగాహనమ, ప్రసార సమాప్తి.

సెంట్రల్ రైల్వే మార్గంలో గండ్లు

కొన్నిచోట్ల యిన్ల మళ్ళింపు: హైదరాబాద్ పెట్టెలు లేకుండా గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ పయనం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7 (పిటిఐ)

సెంట్రల్ రైల్వే మార్గంలో ఏర్పడిన గండ్ల కారణాన, ఢిల్లీ-మద్రాసు రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగిందని ఉత్తర రైల్వేవారు అధికారికంగా ప్రకటన జారీ చేసింది.

గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ జాన్‌పూర్ రాయపూర్, విజయనగరం, విజయవాడ ద్వారా మళ్ళించబడింది. సదరన్ ఎక్స్‌ప్రెస్, ఇటార్సి నుండి నాగ్పూర్ రోడ్ పికింగారాజాబాద్, బాలిపేట అనకాపల్లి ఎక్స్‌ప్రెస్ నుండి, రోడ్, రాయచూరు మార్గం ద్వారాను ప్రయాణిస్తాయి. ఈ నెల 7వ తేదీన న్యూఢిల్లీ నుండి మద్రాసుకు బయలు దేరవలసిన ఎయిర్ కండిషన్డ్ ఎక్స్‌ప్రెస్‌కు బదులుగా, మామూలు కోచులతో బయలు దేరుతుంది. ఈ రైలులో డైనింగ్ కారు ఉండదు.

నిన్న టిరోజున బయలుదేరిన గ్రాండ్ ట్రంకు ఎక్స్‌ప్రెస్‌కు పరావారి హైదరాబాదుకు వెళ్ళే పెట్టెలను కేర్పరచలేదు.

నగరంలో నేడు

శాలిగూడా శుద్ధాశ్రమంలోని దివ్య జీవన సంఘం. శివానంద గ్రంథాలయం: సాయుక్త ఆధ్యాత్మ విద్యా సాయంత్రం 6-30 గంటలకు స్వామి శివానంద 79వ జయంత్యుత్సవం జరుగుతుంది ఈ కార్యక్రమానికి డాక్టర్ బూర్గుల రామకృష్ణరావు అధ్యక్షత వహిస్తారు ఉత్సవసభలో డాక్టర్ దివాకర్ల వెంకటావధాని స్వామి శివానంద జీవితవిశేషాలు, ఆయన తత్వబోధల గురించి ప్రసంగిస్తారు. ఉపన్యాసాలు భజనలకి స్తవల అనంతరం స్వామి సచ్చిదానంద చైతన్య (అడ్వర్డ్) యోగా సభాను ప్రదర్శిస్తారు

* * * *

హిమాయత్‌నగర్ లోని బాలాజీ భవన్ లో సాయంత్రం 6-30 గంటలకు శ్రీ స్వామి శివానంద సరస్వతి మహారాజ్ జయంతి ఉత్సవం జరుగుతుంది.

బంగారం కంట్రోలు ఉత్తర్వు సవరణకు ఎన్నికలు కారణంకాదు

రాజ్యసభలో కేంద్ర ఆర్థికశాఖ స్టేట్ మంత్రి భగత్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7

బంగారం కంట్రోలు ఉత్తర్వును సవరించడానికి త్వరలో జరుగనున్న ఎన్నికలు కారణంకాదని, కేంద్ర ఆర్థిక శాఖ స్టేట్ మంత్రి బి ఆర్. భగత్ నిన్న రాజ్యసభలో ప్రకటించారు.

పైగా బంగారం కంట్రోలు ఉత్తర్వును పూర్తిగా రద్దుచేయాలని పార్లమెంటు సభ్యులు కోరడమే ఎన్నికల ఎత్తుగడ అని ఆయన అన్నారు

బంగారం కంట్రోలు ఉత్తర్వుపై ప్రజలు ఇందిరాగాంధీకి రాసిన విజ్ఞప్తులను పరిశీలిస్తామో శ్రీ భూపేశ్ గుప్త ఒక ప్రశ్నకు జవాబిస్తూ ప్రతిపాదించారు.

ఈ తీర్మానంపై జరిగిన చర్చలో కొత్తగా ఎన్నికయ్యి చేరిన శ్రీ బి ఆర్. భగత్ మొదటిసారిగా ప్రకటించారు.

బంగారం కంట్రోలు ఉత్తర్వును పూర్తిగా రద్దుచేయాలని శ్రీ భూపేశ్ గుప్త మరికొందరు ప్రతిపక్ష సభ్యులు అభ్యర్థించారు.

లోక్‌సభలో మరొక బిల్లు ప్రతిపాదనపై కామత్ అభ్యంతరం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7 యు.ఎన్.ఐ

కేంద్రపాలిత ప్రాంతాలైన ఢిల్లీ హిమాచల్ ప్రదేశ్‌లలో న్యాయసరిపాలనా నిర్వహణలను పేరు చేయడానికి ఉద్దేశించిన బిల్లును పి.ఎస్.పి సభ్యుడు శ్రీ హెచ్.వి. కామత్ అభ్యంతరం చెప్పినందువల్ల నిన్న లోక్‌సభలో ప్రవేశపెట్టడం సాధ్యం కాలేదు.

ఈ బిల్లుతో జతపరచిన ఆర్థికసంబంధమైన వివరణాప్రకటనలో ఈ బిలుకు ఆమోదం పొందిన తరువాత హిమాచల్ ప్రదేశ్‌లో ప్రారంభ వ్యయం, ఏటేటా జరిగే వ్యయం గురించిన వివరాలు లేవన్నది. ఆయన ప్రధాన అభ్యంతరం.

ఈ నెల 10వ తేదీన పూనాలో మేయర్ల సమావేశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 6

ఈ నెల 10వ తేదీన పూనాలో జరుగనున్న మేయర్ల సమావేశంలో మేయర్ల పదవీకాలం పొడిగింపు హక్కు అధికారాలు మొదలగు సమస్యలపై చర్చ జరుగుతుంది.

నగర కార్పొరేషన్ మేయర్ మీర్ అన్వర్ అలీ శాస్త్రి కమిషనర్ అజిత్ సింగ్ ఈ సమావేశంలో పాల్గొంటారు.

అణుశక్తి ద్వారా సముద్ర జలాలలోని లవణాన్ని వేరుపరచి ఈ నీటిని ఉపయోగించుకొని కృష్ణా- పెన్నార్ పథకాన్ని వినియోగించుకొనిమన్రాజధాని నగరంలో మంచి నీటి సరఫరా పథకాన్ని వెంటనే అమలు చేయాలని మన్రాజధాని మేయర్ ఈ సమావేశంలో ప్రతిపాదించ నున్నట్టు తీర్మానంలో సూచించారు.

మునిసిపాలిటీలకు రుణాలు ఇవ్వడానికి పైబాన్స్ కార్పొరేషన్ పెంచాలని ఒక తీర్మానంలో సూచించారు.

మురికి వాడల నిర్మూలన పథకాల మొత్తం భారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే భరించాలని ఒక తీర్మానంలో అభ్యర్థించారు.

రాష్ట్ర ప్రభుత్వాలు పెక్కు మునిసిపల్ కార్పొరేషన్లను రద్దు చేయడం పట్ల ఒక తీర్మానంలో ఆందోళన వ్యక్తం చేశారు.

దేశంలో ఉన్న 28 మునిసిపల్ కార్పొరేషన్లలో పది కార్పొరేషన్లను రాష్ట్ర ప్రభుత్వాలు రద్దుపరచినవనీ, అహ్మదాబాద్ మేయర్ ప్రతిపాదించనున్న తీర్మానంలో పేర్కొన్నారు. ఈ కార్పొరేషన్ల పదవీ కాలం ముగిసినదని కొత్తగా ఎన్నికలు నిర్వహించడంపాధ్యపడదని చెప్పి ఈ కార్పొరేషన్లను రద్దు పరచారనీ ఈ నగరాలలో ఎన్నికలు జరపాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదేనని ఈ తీర్మానంలో వివరించారు

హైదరాబాద్ మేయర్ మీర్ అన్వర్ అలీఖాన్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీ అజిత్ సింగ్ ఈ నెల 9వ తేదీన పూనా నగరానికి బయల్దేరతారు.

ఐదుగు దేశాలనుండి ఇతోధిక దిగుమతులు

సంపన్న దేశాలకు ఇండియా విజ్ఞప్తి

జెనీవా సెప్టెంబరు 7 (ఎ.ఎఫ్.పి)

వర్ధమాన దేశాలనుండి దిగుమతి చేసుకొనే వస్తువుల పరిమాణాన్ని రెట్టింపు చేయాలని అభివృద్ధి చెందిన దేశాలకు ఇండియా విజ్ఞప్తి చేసింది.

వాణిజ్యం అభివృద్ధిపై ఐక్యరాజ్యసమితి మహాసభ సమావేశంలో ప్రసంగిస్తూ భారత ప్రతినిధి శ్రీ డి. కె. శ్రీనివాసాచార్ నిన్న పై విధంగా విజ్ఞప్తి చేశారు.

సంపన్న దేశాలు దిగుమతి చేసుకొనే వాటిలో వర్ధమాన దేశాల వస్తువుల పరిమాణం కేవలం మాత్రమేనని ఆయన చెప్పారు.

వర్ధమాన దేశాలనుండి దిగుమతి చేసుకొనే వస్తువులపై విధించిన పరిమితులలో కొన్నిటిని ఎత్తివేయడం ద్వారా ఆ పరిమాణాన్ని పెంచి వర్ధనని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌లో రక్షణదినం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7 యుఎన్ఐ

పాకిస్తాన్‌లో దేశ వ్యాప్తంగా భారీ యెత్తున పెద అడంబరంతో నిన్నటి రోజున రక్షణదినం జరిగిందని పాకిస్తాన్ రేడియో ఇక్కడ ప్రసారం చేసిన వార్తల వల్ల తెలుస్తుంది.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పెద ఊరేగింపులు జరిగినాయి. వేలాది వర్గాలు పాల్గొనిన బహిరంగ సభలలో పాక్ సాయుధ దళాల పౌరుషాన్ని వర్ణించారు

రావల్పిండిలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో శతఘ్నులు శకటాలు ప్రదర్శించారు. సాయుధదళాల ప్రధాన జనరల్ మహమ్మద్ మూసా రక్షణ దినం ప్రాధాన్యతను వివరించారు



- అతి వేగంగా ఆరిపోతుంది.
- అత్యధిక అవరణకు పరిపోయే పరిమాణశక్తి
- మన్నికకు గ్యారంటీ
- 36 అకర్షణీయ రంగులలో గంధు.
- అపూర్వ పరిపక్వమైన పెయింట్

EPE Aiyara, A. 34C TI

పొగాకు పంటలకు ఇంతకు ముందు లేని సరిక్రొత్త రకమైన రక్షణ!

రోగోర్® మొట్టమొదటి భారతీయ సిస్టమిక్ క్రిమిసంహారిణి

రోగోర్, అనేక పంటలకు ఇంతకు ముందు లేని సరిక్రొత్త రకమైన రక్షణ నిస్తుంది. ఆకులు, వేళ్ల ద్వారా అది పీల్చుకోబడి మొక్క యొక్క పసరు ప్రవాహములోకి పోవును. అక్కడ అది రెండు వారములు వుంటుంది. ఈ సమయంలో మొక్క యొక్క పసరు త్రాగే పీడ క్రిములైనా నశిస్తాయి. రోగోర్ సురక్షితమైన క్రిమి సంహారిణి—మనుష్యులకు హానికరమైనది కాదు.

టాటా ఫైసన్ ఇండస్ట్రీస్ అత్యంత విస్తృతమై అత్యధిక ప్రభావమైన క్రిమి సంహారిణులను చేయుదురని భారతీయ వ్యవసాయదారులకు పూర్తిగా తెలిసిన విషయమే. భారతదేశములో రోగోర్‌ను తయారు చేయుటకు వారు క్రొత్త ఫ్యాక్టరీని నిర్మించారి.

రోగోర్ వాడండి—మొట్టమొదటి భారతీయ సిస్టమిక్ క్రిమి సంహారిణి—మీ పొగాకు పంటల మీద...ఆకులు, మంచి పంటను పొందుదురని నిశ్చయపరచుకోండి.

* రోగోర్ హుంటాబాదు, మలాన, ఇలిపి, మొక్క రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు.

టాటా ఫైసన్ ఉత్పత్తి

TATA FISON RALLIS
టాటా ఫైసన్ రాలీస్

రేపే తిరిగి బ్రహ్మాండమైన ప్రదర్శన
మధ్యాహ్నం 2-30 గంటలకు మ్యాటినీతో ప్రారంభం
అన్నపూర్ణ వారి
"చదువుకున్న అమ్మాయిలు"
నిర్మాత: డి మధుసూదనరావు (బి. ఎ.)
దర్శకులు: ఆదుర్తి సుబ్బారావు
సంగీత: ఎస్. రాజేశ్వరరావు
నటీనటులు: జానకి పాపిత్రి కృష్ణకుమారి సుమ్మడి లేలంగి పద్మనాభం తదితరులు.
రాజేశ్వర్ - సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30
(నవయుగ)

చండీగఢ్ సమస్యపై కొత్త కమిషన్ నియామకానికి విముఖత

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7 (పిటిఐ)

కేంద్ర పాలిత ప్రాంతంగా నిర్ణయించిన చండీగఢ్ భవితవ్యం గురించి పునఃపరిశీలన జరపడానికి ఒక కొత్త కమిషన్‌ను నియమించాలన్న సూచనను కేంద్ర హోంమంత్రి శ్రీ నందా తోసివేశారు.

పంజాబ్ పునర్వ్యవస్థీకరణ బిల్లుపై సాధారణ చర్చను ముగిస్తూ నూతన రాష్ట్రాలయిన పంజాబ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్‌ల పరిధాన్లను పరిధిలోని అన్ని వర్గాలవారు ఏ విధమైన అభ్యంతరమూ చెప్పకుండా ఆమోదించాలని ఆయన కోరారు.

ఈ బిల్లును త్వరగా ఆమోదించడానికి వీలుగా లోక్‌సభ నేడు రాత్రి కోరిన కాల తరువాత కూడా సమావేశమై కొనసాగుతూ చర్చ జరుగుతోంది

సరిగ్గా పన్నెండు గంటలపాటు సమావేశమై 67 క్లాజులలో 28 క్లాజులను ఆమోదించిన తరువాత రాత్రి 11 గంటలకు లోక్‌సభ సమావేశం వాయిదా పడింది.

బీహార్ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదన

పాట్నా, సెప్టెంబర్ 7 (పి.టి.ఐ యు.ఎన్.ఐ)

బీహార్ మంత్రివర్గంపై ఎస్.ఎస్.పి సభ్యుడు శ్రీ కర్పూరి ఠాకూర్, జనసంఘ్ కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు శ్రీ సునీల్ ముఖర్జీ, కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ చంద్రశేఖరసింగ్, రాష్ట్రీయ ఎస్.ఎస్.పి. అధ్యక్షుడు శ్రీ రామానంద తివారీ ఎస్.ఎస్.పి. సభ్యుడు శ్రీ రమానంద తివారీలు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానానికి అసెంబ్లీ స్పీకర్ శ్రీ లక్ష్మీ నారాయణ సుధాంశు అనుమతి నిచ్చారు.

ఈ తీర్మానాన్ని సమర్థిస్తున్న వారి సంఖ్యను తెలుసుకోవాలని స్పీకర్ కోరగా 31 మంది ప్రతిపక్ష సభ్యులు తేది చిలుపుతున్నారు.

నేడే చూడండి
భారత్ ఫిలిమ్స్ వారి
భక్త పోతన
దర్శకత్వం: టి.విశ్వేశ్వరరావు-కాశీం రామిరెడ్డి నిర్మాత: కె.రాజేశ్వరరావు
దీపక్ హైదరాబాద్
ప్రతిరోజు 3 ఆటలు
నవయుగ

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietors of the Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad, Managing Editor & Publisher: K. R. Nandagopal I.M.E.E. Editor: Gora Sastry.